నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం | 01 మార్చి 2025 | www.navatelangana.com

సారథి కళాకారుడిని పరామర్శించిన డీపీఆర్ఓ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సాంస్కృతిక సారథి సంగారెడ్డి జిల్లా కళాకారుడు కొమ్ముల శేఖర్ గౌడ్ అనారోగ్యంతో సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని సారథి జిల్లా టీమ్ లీడర్ అయిదాల సునీల్ ద్వారా తెలుసుకున్న డీపీఆర్ఓ ఏడుకొండలు శుక్రవారం పరామర్శించారు. శేఖర్ గౌడ్ అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. కళాకారులు విధి నిర్వహణలో జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని, తమ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రభుత్వం ద్వారా కల్పించాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ సాంస్కృతిక సారథి సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అయిదాల సునీల్ ఉన్నారు.

ఎఐసీసీ తెలంగాణ నూతన ఇంచార్జిని కలిసిన నీలం మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్‌ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముది రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో జరిగి న టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ నుంచి రైలు లో హైద రాబాద్ చేరుకుని గాంధీ భవన్‌కు వచ్చిన ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ఏఐసీసీ నూ తన ఇన్చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో యువతకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.

సరళమైన భాషలో యోచిస్తే ఉత్తమ పరిష్కారాలు

- శాస్త్రీయ జ్ఞాన సంపదను గుర్తించాలి
- సైన్స్ దినోత్సవ వేడుకల్లో పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త, వ్యవస్థాపకుడు, వ్యాక్సిన్ ఆవిష్కర్త డాక్టర్ కృష్ణ ఎల్లా

నవతెలంగాణ-పటాన్‌చెరు

సరళమైన భాషలో సైన్స్ గురించి ఆలోచిస్తే, ప్రపంచానికి ఉత్తమ పరిష్కారాలను కనుగొంటారని పద్మభూషణ్ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త, వ్యవస్థాపకుడు, వ్యాక్సిన్ ఆవిష్కర్త డాక్టర్ కృష్ణ ఎల్లా అన్నారు. వ్యవసాయ కుటుంబంలో తన పెంపకాన్ని గుర్తుచేసు కుంటూ, డాక్టర్ ఎల్లా శాస్త్రీయ విచారణలో సరళత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, గీతం ఛేంజ్ మేకర్స్ సిరీస్ లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎల్లా సైన్స్, వ్యవస్థాపకతలో తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. తన లోతైన అవగాహన, అనుభవాల ద్వారా గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల్లోని పది ప్రముఖ కళాశాలల నుంచి వచ్చిన 550 మందితో పాటు, పరిశోధకులకు కూడా స్ఫూర్తినిచ్చారు. డాక్టర్ ఎల్లా భారత్ బయోటెక్‌ను స్థాపించడం నుంచి కోవాక్సిన్, టైప్బార్ టీసీవీ, రోటావాక్ వంటి సంచలనాత్మక వ్యాక్సిన్ ల అభివృద్ధి వరకు తన ప్రయాణాన్ని



వివరించారు. ప్రపంచవ్యాప్తంగా నాలుగు బిలియన్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు పంపిణీ చేయడంతో పాటు, అనువాద పరిశోధనకు ఆయన చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంరక్షణను మార్చడంతో పాటు లక్షలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తోంది అనడంలో అతిశయోక్తి లేదు. ఊహ, ఆచరణాత్మకతకు విలువనిచ్చే ఆవిష్కరణ సంస్కృతిని సమర్థిస్తూ, యువ మనస్సులు తమ పరిసరాలను గమనించి ప్రశ్నలు అడగాలని డాక్టర్ ఎల్లా ప్రోత్సహించారు. 'ప్రపంచం చాలా విభజించబడింది, ఆ అంతరాన్ని తగ్గించడానికి ఆవిష్కరణ కీలకం. భారతదేశం 12 నుంచి 15 శాతం జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) వృద్ధిని కోరుకుంటే, ఆవిష్కరణ మాత్రమే సాధ్యం' అని ఎల్లా స్పష్టీకరించారు. భారతదేశంలో ప్రస్తుత ఆవిష్కరణ స్థితిపై ఆయన విచారం వ్యక్తం చేస్తూ, అందుబాటులో ఉన్న శాస్త్రీయ జ్ఞాన సంపదను గుర్తించాలని, సైన్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను స్వీకరించాలని భావి పౌరులను కోరారు. కేవలం ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన భారత్ బయోటెక్ ప్రయాణం, ప్రస్తుతం ఐదు ప్రదేశాలలో నాలుగు వేల మంది బృందానికి ఎదిగిందన్నారు. జీవితంలో అంతర్భాగంగా క్లినికల్ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను, సమస్య పరిష్కారం వైపు దృక్పథంలో మార్పు యొక్క అవసరాన్ని డాక్టర్ ఎల్లా ఎత్తి చూపారు. ముందుగా, ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మతుకుమిల్లి, గీతం ఛాన్స్ లర్ డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్ డాక్టర్ ఎల్లాను సత్కరించారు. ఐబీసీటీ పూర్వ డైరెక్టర్, గీతం విశిష్ట ఆచార్యుడు డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథిని పరిచయం చేయడంతో పాటు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తొలుత, గీతం హైదరాబాద్ లో నెలకొల్పిన మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్‌లేషనల్ ఇనిషియేటివ్స్‌ని డాక్టర్ ఎల్లా ప్రారంభించారు. ఈ అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించడం, ముఖ్యమైన ప్రాంతీయ, జాతీయ, ప్రపంచ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. శాస్త్రీయ ఆవిష్కరణలో ఆచరణాత్మక అనువర్తనాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పరిశ్రమ అవసరాలతో వారి ప్రాథమిక పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టాలంటూ డాక్టర్ ఎల్లా గీతం పరిశోధకులను ప్రోత్సహించారు. గీతంను ఎంఐటీ వంటి ప్రఖ్యాత సంస్థలతో పోల్చిన డాక్టర్ ఎల్లా, గీతం వ్యవస్థాపకుల దార్శనిక నాయకత్వానికి గాను, డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి, ఆయన మనవడు ఎం.శ్రీభరత్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

హుస్నాబాద్ వ్యవసాయ అధికారి నాగరాజు సస్పెండ్

-నకిలీ టోకెన్, ఫోర్జరీ సంతకాల ఘటనలో చర్యలు
-శాఖపరమైన చర్యలకు ఆదేశాలు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



సీసీఐ పత్తి కొనుగోళ్ళలో ఇటీవల ఏఈఓల సంతకాలను ఫోర్జరీ, నకిలీ టోకెన్ల జారీకి పాల్పడిన మండల వ్యవసాయ అధికారి నాగరాజును శుక్రవారం వ్యవసాయ కమిషనర్ గోపి సస్పెండ్ చేశారు. ఇటీవల నవతెలంగాణలో సీసీఐ అవినీతిలో ఎవరి వాటా ఎంత..? కథనానికి స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు. హుస్నాబాద్ మండల పరిధిలోని మీర్జాపూర్, మహమ్మదాపూర్, పందిలా హుస్నాబాద్ పరిధిలోని ఏఈఓల సంతకాల ఫోర్జరీ, 18 నకిలీ టోకెన్‌లతో 947 క్వింటాళ్ల పత్తిని సీసీఐకి పంపించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మార్కెటింగ్ అధికారి విచారణలో తేలింది. ఏవో నాగరాజు నకిలీ టోకెన్‌లు, ఏఈఓల సంతకాల పోర్జరీ చేసింది నిజమేనని రూ.10 లక్షల అవినీతికి పాల్పడినట్లు నివేదికను జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరికి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆ నివేదికను వ్యవసాయ శాఖ కమిషనర్ గోపికి పంపించగా ఏఓ నాగరాజును సస్పెండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్‌తో పాటు శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఏడీఏ శ్రీనివాస్ తెలిపారు.

దంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న పోరాటం



నవతెలంగాణ-గుమ్మడిదల

ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరాయి. గుమ్మడిదల మున్సిపాల్టీకి చెందిన నవ చైతన్య యువజన (మాల సంఘం) నాయకులు శుక్రవారం దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోరాటానికి మద్దతుగా రూ. 5000 ఆర్థిక సాయాన్ని రైతు జేఏసీ అందజేసింది.

విజేత స్కూల్లో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హైస్కూల్లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ.. సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థులకు విజ్ఞానం మరింత మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పై పరిజ్ఞానం ఉన్నవారు ఎక్కడైనా రాణిస్తారు



నవతెలంగాణ-జహీరాబాద్

సైన్స్‌పై పరిజ్ఞానం ఉన్నవారు ఎక్కడైనా రాణించగలుగుతారని మాణిక్ ప్రభు పాఠశాల ప్రిన్సిపల్ వెంకటయ్య అన్నారు. స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో విద్యార్థులు పాల్గొని వివిధ సైన్స్ పరికరాలపై సైన్స్ విషయాలపై చక్కగా వివరించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యా యులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, శివశంకర్, సువర్ణ, లక్ష్మి, రజిని, అనిత, సంగీత, మధు విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్టా చట్టానికి తూట్లు

-జేసీబీని, టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసిన అధికారులు, పోలీసులు..

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేటఅర్బన్ మండలంలో మట్టి దందా యథేచ్ఛగా నడుస్తోంది. రోజుల తరబడి మట్టిని దొంగలు దోచుకెళుండగా, ఆయా గ్రామాలకు ప్రజల ఫిర్యాదుల మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు, త్రి టౌన్ పోలీసులు జేసీబీతో పాటు, మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను సీజ్ చేశారు. త్రీ టౌన్ పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బక్రీ చెప్యాల, వెల్కటూర్ గ్రామాల మధ్యలో వ్యవసాయ పొలంల మధ్యలో నుంచి గత మూడు రోజులుగా ఇష్టారీతిన మట్టిని టిప్పర్లలో తరలిస్తుండడంతో దుమ్ముతో ఇబ్బంది పడిన గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో మట్టిని తరలిస్తున్న ప్రాంతానికి చేరుకుని, వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టా భూమి అయిన సరే ఎవరైనా మట్టిని తలించాలంటే మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి అనుమతులు తీసుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

అధిక ధరలకు మందులు ఎరువులు విక్రయించరాదు

-జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

నవతెలంగాణ-దౌల్తాబాద్



విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు డీలర్లు నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారిణీ రాధిక అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను దుబ్బాక ఏడీఏ మల్లయ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. ఎరువులు పీఓఎస్ మిషన్ ద్వారానే ఎమ్మార్పీకే అమ్మాలన్నారు. డీలర్లు రిపోర్టులు, స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడా సామగ్రి వితరణ

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని దాచారం ఎలుక రాజమ్మ స్మారకార్థం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎలుక కృష్ణ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు భోజనంతో పాటు వాలీబాల్, షటిల్స్ క్రీడా సామగ్రిని శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వాలీబాల్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు మండలి తులసీదాస్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాం తాల నుంచి ఉన్నత విద్య చదువుకోడానికి వచ్చిన విద్యా ర్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చదివిన పాఠశాలకు, ఉన్న హాస్టల్‌కు, చదువు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించే విధంగా ఉన్నత చదువులు చదువుకుంటామని విద్యార్థులు అన్నారు. కాగా హాస్టల్లో 60 మంది విద్యార్థులు ఉంటున్నట్టు వార్డెన్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బీజేపీఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, ఆంజనేయులు యాదవ్, చంద్రారెడ్డి, చెన్నంశెట్టి సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట : ఏడుపాయల వన దుర్గ మాతను మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భాగంగా రథోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జగన్, బాలా గౌడ్, సాయి రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కిష్టయ్య, లింగారెడ్డి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

సిద్ది వినాయక ఆలయాన్ని సందర్శించినన అంజిరెడ్డి



నవతెలంగాణ-న్యాల్‌కల్ : మండలంలోని రేజింతల్ స్వయంభూ సిద్ధి వినాయక ఆలయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు. ప్రసాదాన్ని అందజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు తమదే అని కార్యకర్తలతో ధీమా వ్యక్తం చేశారు. కాగా ఆయన్ను ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గోల్ల భాస్కర్, బీజేపీ మండలాధ్యక్షుడు మల్లేష్ , యువ మోర్చా అధ్యక్షులు విష్ణు సునార్ , ఓంకార్, వీరారెడ్డి తదితరులున్నారు.



నారాయణ పాఠశాలలో ఘనంగా అకాడమిక్ ఫెయిర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాల బ్రాంచ్‌లో అకాడమిక్ ఫెయిర్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ విద్యాసాగర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు విజ్ఞానిక సామాజిక భాషలకు సంబంధించిన వివిధ రకాల ప్రయో గాలను ప్రదర్శించి వివరించారు. ప్రిన్సిపల్ లక్ష్మణ్ మాట్లా డుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందిం చడమే కాకుండా సైన్స్ పట్ల ఆసక్తి ఏర్పడ ుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ విద్యానగర్ ఎస్సై నర్సింలు, ఏఎస్ఐ యాదగిరి, జోనల్ డీజీఎం వల్లి కుమార్, జడ్‌సిఓ కనకరాజు, రాధిక, వనిత, పాఠ శాల ప్రిన్సి పల్ లక్ష్మణ్, ఏడీజీ అశోక్, వీపీలు తేజస్వి, సంతోష్, ఏవో అజయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిరుధాన్యాల రక్షణలో డీడీఎస్ కృషి అమోఘం

- మాజీ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, పీపీవీఎఫ్ఆర్ఏ చైర్మెన్ డా. త్రిలోచన మహాపాత్ర
- జాతీయ ఉత్తమ అవార్డుకు జహీరాబాద్ కేవీకే ఎంపిక

నవతెలంగాణ-జహీరాబాద్

చిరుధాన్యాల రక్షణ.. వాటి అభివృద్ధికి గత నలభై ఏండ్లుగా డీడీఎస్ సంఘం సభ్యులు చేస్తున్న కృషి అమోఘం అని మాజీ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, పీపీవీఎఫ్ఆర్ఏ చైర్మెన్ డా.త్రిలోచన మహాపాత్ర అన్నారు. డెక్కన్ డెవలంమెంట్ సొసైటీ కృషి విజ్ఞాన కేంద్రం డిడ్గి గ్రామ అవరణంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, అటారి జోన్ -10 ఆధ్వర్యంలో పీపీవీఎఫ్ఆర్ఏ న్యూఢిల్లీ సహకారంతో 'పంట రకాలు, రైతుల హక్కుల పరిరక్షణపై తెలంగాణలోని కృషి విజ్ఞాన కేంద్రాలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం' శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా డా.మహాపాత్ర హాజరై మాట్లాడుతూ.. పంటలను కాపాడుతున్న మీరు మహిళా రైతులు కాదు.. శాస్త్రవేత్తలు అని మెచ్చుకున్నారు. రామానుజన్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ విజ్ఞాన దివాస్‌ను పురస్కరించుకుని ఈ విత్తనాల పరిరక్షణను చేస్తుండడం.. విజ్ఞానాన్ని పంచుకోవడం హర్షణీయమన్నారు. 40 ఏండ్ల నుంచి డీడీఎస్ చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. 2 నెలల్లో డీడీఎస్ కెవికెను పిలిచి తాముఅవార్డుతో సత్కరించబోతున్నామన్నారు. కృషి విజ్ఞాన



కేంద్రాల రైతులు చేస్తున్న పనులకు గుర్తింపు వచ్చేలా వారు పరిరక్షిస్తున్నా పంటలను రిజిస్టర్ చేసుకునేందుకు సహకరించాన్నారు. ఇక్కడ ప్రతీ ఒక్క మహిళ ఒక విత్తన బ్యాంక్ అని కొనియాడారు. భూమిని మన పేరు మీదా ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటారో.. అదే విధంగా విత్తనాలు, పంట, చెట్టు మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మహిళా రైతులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక రైతు పనస పండు పై రిజిస్ట్రేషన్ చేసుకొని నేడు కోటీశ్వరుడు అయ్యాడన్నారు. డా. రామాంజనేయులు మాట్లాడుతూ.. డీడీఎస్ మహిళలు 40 రకాల విత్తనా లను కాపాడుతున్నారన్నారు. 40 రకాల పంటలు పండిస్తు న్నారని.. జీవవైవిధ్య జాతరను నిర్వహించి విత్తనాల గొప్పతనాన్ని తెలియచేశారన్నారు. డా. అరవింద్ కుమార్ మాట్లా డుతూ.. రైతులు వరి పంటకు సంబంధించి ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న ఎల్లప్పుడు అందు బాటులో ఉంటానన్నారు. డా. హరి ప్రసాద్ మాట్లాడుతూ.. 59 రకాల రిజిస్టర్డ్ చిరుధాన్యాలకు సంబంధించి జహీరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి ఇకపై ఐఐయంఆర్‌లో పరి క్షించి రిజిస్టర్ చేస్తామన్నారు. డా. దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఇక్కడ ఉన్న చంద్రమ్మ, లక్ష్మమ్మ, అంజమ్మ లాంటి మాతృమూర్తులందరూ చాలా గొప్ప పనులు చేస్తున్నారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుతున్నారు. మహిళలు విత్తనాల బ్యాంక్ ను కాపాడడమే కాకుండా రేడియో, వీడియోగ్రఫీలో కూడా రాణిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 19700 విత్తనాల రిజిస్ట్రేషన్లు వచ్చినాయి, అందులో 14 శాతం తెలంగాణ నుండి రావడం అనేది చాలా గర్వకార ణమన్నారు. కానీ వాటిలో ప్రైవేటు కంపెనీలు ఎక్కువగా ఉండడం బాధాకరమన్నారు.డా. షేక్‌ఎన్. మీరా మాట్లాడుతూ.. 'జహీరాబాద్ గడ్డ.. పాత పంటల అడ్డ' అని అన్నారు. ఇన్ని రకాల పంటలు పండించినా.. వాటిని రిజిస్ట్రే షన్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీపీవీఎఫ్ఆ ర్‌ఏ రిజిస్టర్ జనరల్ డా. దినేష్ అగర్వాల్, అటారి జోన్ - 10 డైరెక్టర్ డా.షేక్ ఎన్‌మీరా, డిడియస్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్ డా. రామాంజనేయులు, డీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. దివ్య, భారతీయ వరి పరిశోధన శాస్త్రవేత్త డా. అరవింద్ కుమార్, చిరు ధాన్యాల ప్రధాన శాస్త్రవేత్త డా. హరి ప్రసాద్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. వి.ఆర్ రెడ్డి, డీడీఎస్ కెవికె సీనియర్ సైంటిస్ట్ హెడ్ డా.వరప్రసాద్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగించాలని ఎంపీకి వినతి





నవతెలంగాణ-గుమ్మడిదల

మండలలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ (మున్సిపల్ సాలిడ్ వేస్ట్)ను తొలగించాలని కోరుతూ రైతు జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల గుమ్మడిదల, నర్సాపూర్, శివంపేట్ మండలాల్లోని 74 గ్రామాల ప్రజల ఆరోగ్యానికి, జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నర్సాపూర్ అడవి (7,413 ఎకరాలు) నష్టపోవడంతో వన్యప్రా ణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ వ్యర్థజలాలు రాయారావు చెరువు సహా 20 చెరువులను కలుషితం చేసే ప్రమాదం ఉందన్నారు. దాని ప్రభావం వ్యవసాయం, పాల ఉత్పత్తిపై పడుతుందన్నారు. దీంతో హైదరాబాద్‌కు సరఫరా అవుతున్న పాలు, కూరగాయల గుణనిలువ దెబ్బతిని ప్రజారోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయంపై ఆధారితపడి జీవనం సాగిస్తున్న తమ బ్రతుకులను ఆగం చేయొద్దని కోరారు. ఈ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రైతు జేఏసీ తరపున ఎంపీ రఘునందన్ రావును కోరారు.

డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తాం

నవతెలంగాణ-జహీరాబాద్



జిల్లాకు మంజూరైన డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తామని జిల్లా హార్టికల్చర్,సేరికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు అన్నారు. జహీరాబాద్ మండలం చిన్న హైదరాబాద్,షేకాపూర్, మొగుడంపల్లి గ్రామంలోని రైతులకు మంజూరైన డ్రిప్ పరికరాలు, డ్రిప్‌పైప్‌లను, బిగించుకున్న విషయమై పరిశీలించేందుకు శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 2,400 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ మంజూరయ్యాయని.. ఇప్పటి వరకు 1300 హెక్టార్ల మేర డ్రిప్ సిస్టంను రైతులు బిగించుకున్నారన్నారు. మరో 1100 హెక్టార్లలో 750 హెక్టార్ల మేర డ్రిప్ ప్రగతి లో ఉందన్నారు. తమ శాఖ మంజూరు చేసిన డ్రిప్ సిస్టం ను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని, చెరుకు అల్లంతో పాటు ఆయిల్ పామ్ పండించే రైతులకు సైతం డ్రిప్‌ను మంజూరు చేశామని, ఇవి బిగించుకున్నవారి పొలాలను పరిశీలించేం దుకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నట్లు వివరించారు. ప్రభ ుత్వం మంజూరు చేస్తున్న డ్రిప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్, పాండు, రాజు ,రమేష్, స్వామి, అంజన్న ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విద్యారుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని గ్లోరియస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్, ఆర్ట్స్ మరియు క్రాఫ్ట్ ఎక్స్పో ఘనంగా ఏర్పాటు చేసారు. అనంతరం గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వ్యక్తీకరించడానికి సైన్స్ ఫెయిర్ సహాయ పడుతుందన్నారు. విద్యార్థులను వివిధ ప్రదర్శనలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధ



నోపా ధ్యాయురాలు ఏ.పవిత్ర, ఉపాధ్యాయులు వి.రాణి, ఎంజె లీల, కె.జయసుధ, మనోరమ జెన , ప్రమీల, ఏ.హారిక, ఎస్.సునీత, జ్యోతి, విజయ, కె.శిరీష, కె.లలిత, సుశీల, కుమారి, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రాళ్ల దాడిలో మృతి చెందితే క్యాన్సర్‌గా వైద్య ధృవీకరణ?

ఈ విషయంపై సమగ్ర విచారణ జరపాలి

మాజీ మంత్రికి మెమోరాండం అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్



రాళ్ల దాడిలో మృతి చెందిన అమ్మాయికి క్యాన్సర్‌తో మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం అంతారం గ్రామంలో ఈ నెల 11న రాళ్ళ దాడిలో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన 15 ఏళ్ల అలియ బేగంకి.. ఆసుపత్రి నివేదికలో 'క్యాన్సర్ కారణంగా మృతి చెందిందని' పేర్కొనడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరుతూ కోహిర్ మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ లైక్ అహ్మద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌కు శుక్రవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాళ్ల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమ్మాయికి వేరే కారణంగా మృతి చెందినట్లు చూపించడం అన్యాయమన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ఆశ్రయించి.. తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌గౌస్, అయూబ్ సహారా, కోహిర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మొద్దు

ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మొద్దనీ, బాగా ఉడకపెట్టిన వాటికి వైరస్ సోకదనీ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా పౌల్ట్రీ రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్ అండ్ ఎగ్ మేళా కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పౌల్ట్రీ రైతులకు మక్కలు, విద్యుత్ సబ్సిడీపై ఇచ్చిందనీ, పౌల్ట్రీ రైతులను పట్టించుకోవాలని ఈ ప్రభుత్వానికి సోయి లేదన్నారు. గతంలో అపోహలు వస్తే కేసీఆర్‌తో పాటు ప్రజా ప్రతినిధులు అంతా చికెన్ తిని అపోహలను దూరం చేసి ప్రజలకు నమ్మకం కల్పించామని, అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమేనన్నారు. 70 డిగ్రీల వరకు ఉడక పెడితే ఎలాంటి వైరస్ ఉండదని ప్రపంచ ఆరోగ్య సంస్థనే(డబ్ల్యూహెచ్ఓ) చెప్పిందన్నారు. కొంతమంది సృష్టించిన అపోహలతో మాంసం ధరలు కొండెక్కినాయనీ, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్నారు. రైస్, రోటి కంటే చికెన్, గుడ్డే ఆరోగ్యానికి మేలన్నారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద పౌల్ట్రీ సిద్దిపేట జిల్లాలోనే ఉందన్నారు. చికెన్ తింటే ఎలాంటి హాని లేదు, నేను కూడా చికెన్ తింటున్నాను మీరందరూ కూడాతినాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని చికెన్ తినవద్దని వస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని గోల్డెన్ చికెన్ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 70 డిగ్రీలతో ఉడికించి తిన్నట్లయితే ప్రజలకు ఎటువంటి హాని జరగదన్నారు. ఈ చికెన్ మేళాలో పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నహీముద్దీన్, నాయకులు జితేందర్ రెడ్డి, సేనాధిపతి, రాకేష్ గౌడ్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.



ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ఏడి వెంకటేశ్వరరెడ్డికి ముందస్తు అడ్మిషన్ల విషయంలో దృష్టి సారించాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే జిల్లాలో పీఆర్ఓలను, స్కూల్ టీచర్‌లను పెట్టుకుని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారన్నారు. అధికారులు, ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని జనార్ధన్ విద్యా శాఖ అధికారులను కోరారు. నిబంధనలకు విరుద్ధంగా జిల్లా వ్యాప్తంగా కొన్ని కార్పొరేట్ పాఠశాలలు తమ పాఠశాలల్లో ప్రవేశం పొందాలని గ్రామాల్లో తిరుగుతున్నారని విద్యా సంవత్సరం పూర్తికాకముందే వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు చేయడం దీనిపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలు పూర్తిగా విద్యా శాఖ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయని సెలవు దినాల్లో కూడా విద్యార్థులకు స్పెషల్ క్లాసుల పేరిట తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని జిల్లాలో కొన్ని పాఠశాలలకు అనుమతులు లేకుండా నడిపిస్తున్నారని అధికారులకు గుర్తు చేశారు. విద్యాధికారులు తొందరగా స్పందించి ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. కార్పొరేట్ విద్యాసంస్థలు తమ తీరు మార్చుకోకుంటే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఆర్గనైజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల ప్రసన్నకుమార్ జిల్లా నాయకులు జక్కుల అనిరుద్‌లు ఉన్నారు..

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



నవతెలంగాణ-చౌటకూర్

చౌటకూర్ మండల పరిషత్ కార్యాలయాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే.జానకిరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా ఆయనకు ఎంపీడీవో శంకర్, పంచాయతీ కార్య దర్శులు పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ.. దోమలు అధికంగా ఉంటే ప్రజలు రోగాల బారిన పడుతారని.. కాబట్టి ముందస్తుగానే గ్రామాల్లో స్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని ఎంపీడీవోకు సూచించారు. తాద్దాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల మజీద్ దగ్గర ఉన్న పైప్‌లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేయించాలని గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సిద్దమ్మకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శంకర్, పీఆర్ఏఈ జి.శశి కుమార్, పంచాయతీ కార్యదర్శి సిద్దమ్మ, ఎంపీపీ కార్యాలయ జూనియర్ సహాయకులు, ప్రీతం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే కుటుంబ అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-కొండాపూర్

మహిళా సాధికారతతోనే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, మహిళలందరూ పొదుపు చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ కోఆర్డినేటర్ జ్యోతి అన్నారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామీణ జాతీయ ఉపాధి కూలీలకు, మహిళలకు శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్న పొదుపులతోనే ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఆ కూడబెట్టిన పొదుపులో నేరుగా బ్యాంకు ఖాతాలో వేసి ప్రతి ఒక్కరూ బ్యాంకులో బీమా పొందాలని కోరారు. బ్యాంకు పేరిట జరిగే మోసాల పట్ల నిరంతరం మహిళను అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు సేవలను పసిగట్టి సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి.. ఓటిపి అడిగితే చెప్పొద్దని ఇలాంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ మీనా, మహిళలు పాల్గొన్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించొద్దన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులుఈ విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుఉంటామన్నారు.

పంచాయతీ పనులపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లలకు ఎంపీడీవో ఏపీఓ రంగారావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నర్సరీ షెడ్, ఇంటి పన్నులు, ఉపాధి పనులు చేయాలని సూచించారు. ఇంటి పన్నుల వసూలు 100శాతం పూర్తిచేయాలన్నారు. కాగా ఇటీవలే సిర్గాపూర్ మండలం నుంచి బదిలీపై న్యాల్కల్ మండలానికి వచ్చిన ఎంపీఓ సౌజన్య మాట్లాడుతూ.. కార్యదర్శులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. కాగా నూతన ఎంపీఓను సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో సన్మానించారు.

ఈనెల 4న ఎన్పీఆర్డీ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఈనెల 4న ఉదయం 11.00గంటలకు సంగారెడ్డి కేకే భవన్‌లో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.బసవరాజ్, కే.నర్సింలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలపై చర్చిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతు ందన్నారు. ఈ సమావేశానికి ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ,జిల్లా గౌరవ అధ్యక్షులు మాణిక్ హాజరు అవుతున్నారన్నారు. జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు సమయపాలన పాటించి తప్పకుండా హాజరు కావాలనీ కోరారు.



పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని హెచ్ఎం గురునాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రామేశ్వరి, మాజీ ఎంపీటీసీ నల్లవల్లి మల్లిక హాజరై కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో 40 రకాల ప్రాజెక్టులను స్వయంగా విద్యార్థులు తయారు చేశారు. ఈ చక్కటి సైన్స్ ఫెయిర్ అందర్నీ ఆకట్టుకుంది. హెచ్ఎం గురునాథ్ మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం వెలికితీస్తుందన్నారు. విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా తయారుకావడానికి ఎంతో దోహపడు తుందన్నారు. సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ మల్లిక శ్రీనివాస్‌రెడ్డి స్పాన్సర్‌గా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రామేశ్వరి, మాజీ ఎంపీటీసీ మల్లిక, హెచ్ఎం గురునాథ్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సైఫోదిన్, మంగలి నర్సింలు, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జైసింగ్, శ్వేత, కృష్ణ తదితరులున్నారు.



మునిపల్లి : మండలంలోని కంకోల్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. విద్యార్థులు రకరకాల సైన్స్ పరికరాలు తయారుచేసి వాటి ఉపయోగాలను వివరించారు. సివి రామన్ విజ్ఞాన శాస్త్ర రంగంలో చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉమేష్ మాట్లాడు తూ.. విద్యార్థులందరూ విజ్ఞాన శాస్త్ర రంగంలో కృషిచేసి దేశానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి ఉమేష్, ఉపాధ్యాయులు అజారుద్దీన్, రాములు, ఫిర్దోష్ యస్మిన్, రఫత్ జమీల, నసీం బేగం, శ్రావణి సీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి.. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేటి విద్యార్థులను రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దాలని పాఠశాల చైర్మెన్ రామేశ్వరి అన్నారు.మంచిగా చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం సఫియా సుల్తానా విద్యార్థులకు సూచించారు.డీఈవోగా హరన్, ఎంఈఓగా ఫైజాన్ , హెచ్ఎంగా ఆఫ్సన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సఫియా సుల్తానా, ఏఎంసీ చైర్మెన్ రామేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. జ్యోతినగర్‌లో రోడ్డుపైనే చెత్త వేస్తున్న వారిని గుర్తించి కమిషనర్ ఆదేశాలతో ఇద్దరికీ జరిమానా వేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాండు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఢమాల్!



- పడిపోయిన భూముల రిజిస్ట్రేషన్లు
- ప్రభుత్వ ఆదాయం మందగమనం
- రియల్ ఎస్టేట్ రంగంలో లక్షలు పెట్టుబడి పెట్టినా వడ్డీలురాణి వైనం
- లబోదిబోమంటున్న ఇన్వెస్టర్లు
- గత పదేండ్ల పతనానికి భూముల ధరలు

నవతెలంగాణ-ఝరాసంగం

ఏ ప్రభుత్వానికి అయినా ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం.. ఇంకొకటి మద్యం వ్యాపారం. అందుకే ఆ రెండింటిని ప్రోత్సహించి ఏ ప్రభుత్వమైన ఆదాయం పెంచుకోవాలని చూస్తుంటుంది తప్పా తగ్గించుకోవాలని మాత్రం చూడదు. అయితే 'గతమెంతో ఘనం.. ఇప్పుడంతా శూన్యం' అన్నట్లుగా తయారైంది మండలంలో రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి. గత కొద్ది రోజులుగా ఇక్కడి అమ్మకాలు, కొనుగోళ్లు చూస్తుంటే ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. మండల వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా ఢమాల్ అని పడిపోయింది.

భూములు,ప్లాట్లు కొనేందుకు ఆసక్తి చూపని జనం

ప్రస్తుతం హైడ్రా సంగారెడ్డి జిల్లా వరకు చేరుకుంది. అక్రమార్కులు చేసిన పనికి చాలా మంది పేదలు బలవుతున్నారు. కొనే ముందు అన్నివిధాలా చూసుకోకపోవడంతో ఇప్పుడు కోట్లాది రూపాయల ఆస్తులను నష్టపోతున్నారు. రియల్ వ్యాపారులను నమ్మికొని మోసపోయి ఇప్పుడు లబోదిబోమంటున్నారు. దాంతో ఇప్పుడు హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయిందని చెప్పవచ్చు. ఆస్తులు కొనాలంటే ప్రతి ఒక్కరూ భయపడిపోతున్నారు. దాంతో రియల్, నిర్మాణరంగం పూర్తిగా మందగమనంలోకి పడిపోయింది. చాలావరకు సర్వేలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నారు. అక్ర మ లేఅ వుట్లతో ప్రజలు ఆగం కాగా.. ఇప్పుడు కొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కోట్ల రూపాయలు పెట్టి కొను గోలు చేస్తే ఎప్పుడు ఎలాంటి నోటీసులు అందు కోవాల్సి వస్తుందోనని ఆందోళనలతో ఉన్నారు. ఇప్పుడు ఇలాంటి భయమే పట్టణాలకు, మండల కేంద్రాలకు వ్యాపించింది. దీంతో భూములు, ప్లాట్లు కొనేందుకు ఎవరు ఆసక్తి చూపడం లేదు.

తగ్గిన రిజిస్ట్రేషన్స్ గ్రాఫ్..

మండల పరిధిలో 2022-2025 వరకు అమ్మకాలను పరిశీలిస్తే ఈ అంశాలన్నీ ఇట్టే అర్థం అవుతున్నాయి. మండలంలో ఏకంగా 95 శాతం అమ్మకాలు పడిపోయాయి. దాంతో రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు గగ్గోలు పెడుతోంది. దీనికి ప్రధాన కారణం హైడ్రా అని అందరికీ తెలిసిందే. అవును హైడ్రా.. గత కొన్ని రోజులుగా అక్రమ కట్టాలను కూల్చివేస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్న కట్టడాలను గుర్తించి వాటి భరతం పడుతోంది. పేద, ధనికుల ఇళ్లు అని చూడకుండా.. లోన్లు, ఈఎంఐలు అని చూడకుండా అన్నింటినీ నేలమట్టం చేస్తోంది. ఇదే ప్రభావం ప్రస్తుతం మండల కేంద్రాలపై కూడా చూపడంతో రియల్టర్లు భూవులు కొనేందుకు అనాసక్తిగా ఉన్నారని అర్థమవుతోంది.

ప్రభుత్వ ఆదాయం మందగమనం

రిజిస్ట్రేషన్లు ఎన్ని జరిగితే ప్రభుత్వానికి అంతలా ఆదాయం పెరుగుతుంది. కానీ హైడ్రా ఎఫెక్ట్‌తో రిజిస్ట్రేషన్లు చాలావరకు తగ్గిపోయాయి. దాంతో ప్రభుత్వ ఆదాయం కూడా కాస్త మందగించినట్లుగానే తెలుస్తోంది.నిజానికి ఏటా దసరా, దీపావళి తరువాత ప్లాట్ల అమ్మకాలు ఎక్కువగా కనిపిస్తాయి. ప్లాట్లు కొనాలనుకునే వారు ఈ రెండు పండుగలను బేస్ చేసుకొని కొంటుంటారు. కానీ.. ప్రస్తుత పరిస్థితులు అలా కనిపించడంలేదు. కొత్త ప్లాట్లు, భూములు కొనేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కరోనా సమయంలోని పరిస్థితులనే చూడాల్సి వస్తుందనిపలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుందా..?

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముందు కూడా ఎన్నో లక్ష్యాలు ఉన్న, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సి ఉంది. అటు గత ప్రభుత్వం చేసిన అప్పులనూ మోయాల్సి ఉంది. కానీ ఈ సమయంలో హైడ్రాను తీసుకురావడం కూడా సంచలనంగా మారింది. ప్రస్తుతం మండలంలో 4 శాతానికి భూముల రిజిస్ట్రేషన్లు, పడిపోయాయంటే ముందు ముందు మరిన్ని భయంకర పరిస్థితులు తప్పవేమో అన్న అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. అటు పూర్తిగా రుణమాఫీ చేయక, ఇటు యాసంగి రైతు భరోసా లేక రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత పరిస్థితులు నెలకొన్నాయి. రైతు భరోసా కొంతమేరకు జమ అయినప్పటికీ మరికొందరి రైతుల ఖాతాలో ఎప్పటి వరకు డబ్బులు జమవుతాయనే అనుమానాలు రైతుల్లో లేకపోలేదు. వీటన్నిటిని కాదని సర్కార్ ఎలా ముందుకు వెళ్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మరికొన్ని రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుందా లేక మరింత పతనానికి చేరుకుంటుందా అనేది వేచి చూడాలి.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో తనిఖీలు

నవతెలంగాణ-సంగారెడ్డి



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్‌లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగావిద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ వద్ద ప్రాథమిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్‌లో ఫ్లైఓవర్ ప్రారంభానికి ముందు ప్రాథమిక సదుపాయాలను కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం ఈ విషయమై జాన్ నిసార్, మొయిన్‌ల నేతృత్వంలో స్థానికులు వివిధ శాఖల అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకువె ళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్లైఓవర్ చుట్టుపక్కల పటిష్టమైన రహదారుల నిర్మాణం, సమర్థవంతమైన డ్రయినేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. దాంతో దుమ్ము ధూళి కాలుష్యం తగ్గి, ట్రాఫిక్ సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. తెలంగాణ మునిసిపాల్టీ చట్టం 2019 నిబంధనల ప్రకారం ఫ్లైఓవర్ చుట్టుపక్కల ఉన్న సడలిన మట్టితో ఏర్పడిన దుమ్ము, ధూళి, పర్యావరణ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఫ్లైఓవర్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు సన్నగా ప్రమాదకరంగా ఉండటంతో, ట్రాఫిక్ జాం మరియు ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందువల్ల, ఇరువైపులా రహదారులను ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రమాణాలకు అనుగుణంగా విస్తరించి, భద్రతను మెరుగుపరచాలన్నారు. ఫ్లైఓవర్ చుట్టుపక్కల ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, పశువుల మార్కెట్ గోడలు, పాత గేట్లు, ఇతర అనవసర నిర్మాణ మార్గంలో అడ్డంకులుగా ఉన్నాయని.. వాటిని చట్టపరంగా తొలగించి, అనుకూల మార్గాలను విస్తరించాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డంకులుగా ఉన్న ఇళ్లు, దుకాణాలు, ముస్లిం సమాధులు, మజార్, ఆలయాలు ఇతర నిర్మాణాలను తెలంగాణ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంట్ చట్టం 1975 ప్రకారం సరైన ప్రదేశాలకు మార్చాలని.. తద్వారా ట్రాఫిక్ వ్యవస్థను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్, ముహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ జామీల, మహమ్మద్ మహేమూద్, ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఎల్‌సి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కూన వేణు, పాఠశాల కరస్పాండెంట్ కె. అంథోనిరెడ్డి, విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. సైన్సు డే సందర్భంగా పాఠశాల యాజమాన్యం సైన్సు ఉపాధ్యాయులను, కూన వేణును సత్కరించింది. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ముఖ్య అతిథులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంద ర్శించారు. వ్యవసాయరంగానికి సంబంధించి రోబోను తయారు చేసిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కూడా వేణు మాట్లాడుతూ.. విద్యార్థులు నైతిక విలువలు కలిగి ఉండాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కె.అంథోనిరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఎల్‌సి ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంతర్లీన శక్తులను వెలికి తీయడానికి ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులు నేతృత్వం వహించడం వలన నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యా ర్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

కార్మికులను తొలగించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కంగ్టి



మండల పరిధిలోని భీమ్రా గ్రామంలో పదేండ్లుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను గ్రామ కార్యదర్శి సంజీవ్ తొలగించారని.. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సత్తయ్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. భీమ్రా గ్రామంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తొలగించి కొత్తవారిని నియమించడం సరైన పద్ధతి కాదన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించే ముందు గ్రామ పంచా యతీలో గ్రామ సభ పెట్టి తీర్మానం చేయాలని.. కానీ తీర్మానం చేయకుండా తనకు నచ్చిన వారికి తీసుకోవడం తీసివేయడం చేస్తున్నారన్నారు. తొలగించిన వారి పేర్లను మళ్లీ రికార్డులో ఎక్కించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు సతీష్,శివరాజ్, కార్మికులు మాధవ,గంగారం, నరసమ్మ, విద్యవతి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం.. కమనీయం

- కళ్యాణంలో పాల్గొన్న భక్త జనం
- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించని ప్రభుత్వం

నవతెలంగాణ-ఝరాసంగం



సంగారెడ్డి జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో కేతకి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన శుక్రవారం శ్రీ పార్వతీ సంగమేశ్వరుల కళ్యాణం ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ కమనీయంగా నిర్వహించారు. అంతకు ముందు ఉదయం 4.30 సమయంలో అగ్నిగుండం నిర్వహించారు. భక్తులు అగ్నిగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన రుద్రస్వాహకార హెూమము,పూర్ణాహుతి చేపట్టారు. సాయంత్రం భక్తజనుల మధ్య స్వామివారి కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్రంలో గ్రేడ్6 ఆలయం అయినా ఉత్సవాలకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదు. కనీసం స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పంచలేదు. ఇవన్నీ ఆలయం తరపున సమకూర్చుకున్నారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రత్యేకంగా మహిళలకు వాయినాలు అందజేశారు. రాత్రికి స్వామి అమ్మవారల ఉత్సవ మూర్తులను విమానరథంలో బసవేశ్వర మందిరం వరకు ఊరేగించారు. కళ్యాణోత్సవంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఆలయ ఈఓ శివ రుద్రప్పస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన పరికరాలు అద్భుతం

నవతెలంగాణ-జహీరాబాద్



చిన్న చిన్న తరగతుల విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ దృక్పథానికి చెందిన పరికరాలను పరిశీలిస్తుంటే ఈ విద్యార్థులు రాబోవు రోజుల్లో శాస్త్రవేత్తలుగా మారడం ఖాయమని లోటస్ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ మనసారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా ఆచార్య పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. నేడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో మూడో తరగతి విద్యార్థుల సైతం ప్రయోగాలను తయారు చేసి పోటీ పడుతున్నారన్నారు. ఇదే ఉత్సాహం ఉన్నత విద్య వరకు ఉంటే ఆ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో శాస్త్రవేత్తలుగా తయారవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బసవరాజ్, పాఠశాల నిర్వాహకులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ మోసేస్, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైన్సు లేకుంటే ప్రపంచ మనుగడనే లేదు



నవతెలంగాణ-వట్‌పల్లి

సైన్సే లేకుంటే ప్రపంచ మనుగడనే లేదని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత మౌర్య అన్నారు. అల్లాదుర్గం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రవంతి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాంత మౌర్య మాట్లాడుతూ.. ఒక పక్క సైన్స్, టెక్నాలజీ వృద్ధి చెందుతుంటే.. మరోపక్క ప్రజలు బాబాలను, గుళ్లను, గోపురాలని విశ్వసిస్తూ మూఢనమ్మకాల ఊబిలో కూరుకుపోయి ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం, కుల నిర్మూలన పూర్తికాకపోవడంతోనే ప్రజలు మూఢనమ్మకాల భారీన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం సమసమాజాన్ని చైతన్య పరిచేందుకు విద్యావంతులు, మేధావులు, ప్రొఫెసర్లు, యువకులు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తూ మ్యాజిక్ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ తోక నరసింహులు, నక్క శ్రీధర్, ఉపదేశి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కల్పించి భవిష్యత్‌లో ఎన్నో ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను ప్రోత్సహిం చామని శ్రీ విద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ అన్నా రు. అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు సైన్స్ ప్రయోగ పరికరాలతో కొన్ని ప్రాజెక్టులు తయారు చేసుకొచ్చారు. వారు తయారు చేసిన ప్రాజెక్టుల గురించి తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు చక్కగా విశ్లేషించారు. సైన్స్ ప్రయోగ ప్రాజెక్ట్ చేయడానికి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో నైపుణ్యాలతో ప్రాజెక్టులు తయారు చేసి సైన్స్ పట్ల ఆసక్తి ని పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిటలాక్ష్యప్ప, ఉపాధ్యాయులు సునీత, నిర్మల, వనజ, ప్రియాంక, దుర్గ, విజయ, పల్లవి, వసంత, అనురాధ, విలాస్యో, తిరాజ్, షీలా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్

3

శనివారం | 01 మార్చి 2025 | www.navatelangana.com

వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని నాగ్సన్ పల్లిలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. సూరారం మల్లా రెడ్డి ఆసుపత్రి డాక్టర్లు నగ్సన్ పల్లిలో వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అల్మాయపేట ఎల్లం ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ ఎల్లం సూచించారు. కీళ్ల నొప్పులు కాళ్ల నొప్పులు, శ్వాసకోస వ్యాధులకు డాక్టర్లు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నరహరి, పంచాయతి కార్యదర్శి దుర్గ, డాక్టర్లు సాయి కరణ్, సుదర్శన్, హరి కృష్ణ, నాగప్ప, ప్రశాంతి, శ్రావణి, శ్రీశైలం, ఇస్రాత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు కృతజ్ఞతలు

- బీఎస్పీ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, జిల్లా ఇంఛార్జి.కుతాడి నర్సింలు.



నవతెలంగాణ-నర్సాపూర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి పట్టభద్రునికి నర్సాపూర్ బీఎస్ పీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, జిల్లా ఇంచార్జి కుతాడి నర్సింలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారంలో సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్నకుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.

మనోహరాబాద్ ఎంపీడీవోగా కృష్ణమూర్తి



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ ఎంపీడీవోగా కృష్ణమూర్తి బాధ్యతలను స్వీకరించారు. మనోహరాబాద్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న బి. వెంకటేశ్వర్ రెడ్డి పదవి విరమణ శుక్రవారం పొందారు. దాంతో మండల ప్రజా పరిషత్ మనోహరాబాద్‌కు ఫుల్ అడిషనల్ చార్జి ఎంపిడిఓగా బి. కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఫుల్ అడిషనల్ చార్జ్ బాధ్యతలు రావడంతో పదవి విరమణ పొందిన వెంకటేశ్వరరెడ్డి నుంచి బాధ్యతలను స్వీకరించారు.

నగరంలో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగా-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యం లో పౌర హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను ఎవరు కూడా నమ్మకూడదన్నారు. చేతబడి, బాణామతి లాంటి వాటిపై అవగాహన పెంచుకొని, ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం, జోగిని వ్యవస్థపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్, పోలీస్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. కలెక్టర్‌గా కొండి రేవంత్ కుమార్, డీఈవోగా కృపాకర్, ఎంఈఓగా నిఖిల్, హెచ్ఎంగా అరవింద్, ఉపాధ్యాయులుగా హరి కేశవ్, అజయ్, పూజ, మానస, రామ్, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్ల పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల జెడ్పీటీసీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఈఓగా గణేష్, ఎంఈఓగా హర్షవర్ధన్, ఎచ్ఎంగా సంపత్ కుమార్, పీఈటీగా జగదీశ్, ఉపాధ్యాయులుగా మోక్షిత, భావన, కీర్తన, అక్షయ, ఉషశ్రీ, శివాని, ప్రసన్న ప్రవళిక, నవనీత, నీరజ, నాగరాణి, కృష్ణ, జగదీశ్, ప్రణయ్, తరుణ్, నవీన్, కార్తీక్‌లు వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం యాదగిరి ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం స్వయంపాలనలో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న విద్యార్థుల బోధన సరళిని పర్యవేక్షించారు. పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకోవడం పట్ల విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫోటోలు దిగి, డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. తమ పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్వయంపాలన దినోత్సవ వేడుకలతో పిల్లుట్ల పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణంలా మారిపోయింది.

ఏడుపాయలలో అత్యంత వైభవంగా రథోత్సవం



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా, శోభాయమానంగా జరిగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు తెలంగాణ రాష్ట్రం నుండే కాక పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు.

ఘనంగా మాజీ జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్ స్టాప్ వద్ద మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పప్పుల సిద్ధరామ్ రెడ్డి, జిపి స్వామి, శెనగపల్లి తిరుపతి, జాల పోచయ్య, గెరిగంటి బాబు, గరుగుల సుధాకర్, నరేందర్, అమర్, ఎల్లం, బక్కోళ్ల కుమార్‌లు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్‌డే సంబరాలు







నవతెలంగాణ-వెల్దుర్తి

రాతియుగం నుంచి నేటి వరకు మానవ మానవ మనుగడకు సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈఓ అరికెల యాదగిరి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని బండ పోసాని పల్లి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల చేత వివిధ రకాల సైన్స్ నమూనాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రదర్శించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ చిన్నచిన్న మిషన్ల నుంచి బల్బు స్పేస్ రీసెర్చ్ వరకు ఎన్నో అంతుచిక్కని రహస్యాలను అర్థం చెప్పేవే సైన్స్ అని అన్నారు. వ్యవసాయం నుంచి చంద్రమండలం వరకు ఎన్నో అద్భుతాల్లో సైన్స్ దాగి ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడములో ప్రపంచ స్థాయిలో అగ్రనాయకత్వా స్థితికి చేర్చడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర శాస్త్రజ్ఞుల పాత్ర విలువ కట్టలేనిదన్నారు. జాతీయ స్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం వ్యాప్తి చేయడం జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సైన్స్ నమూనాలు ఏర్పాటు చేయడం పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ నందు అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్ దిగంబర్, వెంకటేశులు ఎగ్జిబిషన్ నిర్వహణ చేపట్టారు. సైన్స్ ఎగ్జిబిషన్లో శెట్టిపల్లి, ఎద్దులపల్లి, రామయ్య పల్లి, బండ పోసాని పల్లి, విద్యార్థులు సుమారు 300 వరకు ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరామా గౌడ్ తెలిపారు. ఈ సైన్సు ఫెయిర్‌లో ఉపాధ్యాయులు చంద్రం, శ్యాం కుమార్, సురేష్ కుమార్, విజయభాస్కర్, సుజా త, రాజప్ప, నరేందర్, లక్ష్మి కాంతం పాల్గొని విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ వల్ల అనేక విషయాలను నేరుగా చూసి నేర్చుకున్నామని విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని వెంకటాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయురాలు పి.శారద ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాసం, పాటల పోటీలు,సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు హెచ్ఎం శారద సైన్స్ ఉపాధ్యాయులు శివకుమార్, జ్యోతిలతో కలిసి బహుమతులను అందజేశారు. పాఠశాలలో విద్యార్థినీ, విద్యా ర్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు జి.సిద్ధిరాములు, శివకుమార్, వసుధ, రతన్, రవీందర్, మల్లిక, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

సర్ సివి రామన్ 'రామన్ ఎఫెక్ట్' ను కనుగొన్న సందర్భంగా మండల పరిధిలోని రాంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం సైన్స్ డే సంబరాలు నిర్వహించారు. సైన్స్ టీచర్లు అన్నారం అర్జున్, కుమారస్వామి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల భౌతిక రసాయన శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాలైన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి మాట్లాడుతూ సైన్స్ అంటేనే తెలుసుకోవడం అని మన జీవితాలతో సైన్స్ ప్రతినిత్యం ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు కూడా సివి రామన్‌ను స్ఫూర్తిగా తీసుకొని బాల సైంటిస్టులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. సివి రామన్ సేవలను విద్యార్థులు ఉపన్యాస రూపంలో చక్కగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య నరేష్, చంద్రకాంత్, షాదుల్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులచే సొంతగా తయారు చేసిన సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కూచన్ పల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మధుమోహన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులచే తయారు చేసిన ప్రయోగ ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయని, ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి, సైన్స్‌పై అభిరుచి పెంపొందుతుందన్నారు. సైన్స్ నిత్యజీవితంలో ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని పాదయాత్ర

- ఎన్నికల హామిని నిలబెట్టుకొవాలి
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి .శంకర్

నవతెలంగాణ-నిజాంపేట్

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. మండల పరిధిలోని నార్లపూర్ నుంచి నిజాంపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ అధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను నార్లపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 24-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు. రానున్న బడ్జెట్‌లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నదన్నారు. 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్‌గా మారి బడి బయట ఉన్నారన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నార్లపూర్, కల్వకుంట్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు, రజాక్ పల్లి, నిజాంపేట, ఉపాధ్యాయ, అంబేద్కర్ సంఘాల నాయకులు పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. ఈ పాదయాత్రలో నిజాంపేట మండల నాయకులు డి బి ఎఫ్ బత్తుల కోటేశ్వర్, స్వామి, జగన్, మద్దికుంట నర్సింలు, తోట మీది చంద్రం, బ్యాగరి రాజు, మహమ్మద్ యాకూబ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



తొందరలోనే శ్రీగురుపీఠం నిర్మాణం పూర్తి

- శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మెన్ శివకుమార్ గౌడ్

నవతెలంగాణ- శివ్వంపేట

దేశంలో ఎన్నో గురుస్థానాలు ఉన్నప్పటికీ కూడ గురువుకు ఒక ప్రత్యేకమైన పీఠం స్థాపింపజేయాలనే ఆలోచనలతో శ్రీగురుపీఠం నిర్మాణం చేపట్టినట్లు ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ తెలిపారు. గుంటూరు శ్రీశ్రీ విశ్వం జీ విశ్వయోగి మహారాజ్ ఆశీస్సులతో మండలంలోని గూడూరులో తన స్వంత పట్టా భూమిని విరాళంగా అందించి, అందులో దాతల సహకారంతో శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతనంగా శ్రీగురుపీఠం నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణ పనులను వీలైనంత తొందరలోనే పూర్తి చేయనున్నట్లు ట్రస్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. శ్రీగురుపీఠం ట్రస్టీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆలయ శిల్పి బాలసుబ్రమణ్యంతో కలిసి దత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథుని మందిర నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ అనతి కాలంలోనే శ్రీగురుపీఠం నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. దాత ల సహకారంతో మిగిలిన పనులన్నింటిని కూడ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, ట్రస్టు సభ్యులు నోముల హన్మంతు గుప్త, శ్రీనివాస్ గౌడ్, కములయ్యగారి అర్జున్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బ్రహ్మాచారి, విశ్వశ్రీ లా ఛాంబర్స్ సీఏఓ లిఖిత, శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి (చిన్న),పాల్గొన్నారు



విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని శ్రీధర్ గుప్తకు ఆహ్వానం



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని చిన్నచింత కుంట గ్రామంలో మార్చి 8 నుంచి 12 వరకు శ్రీ రేణుక పరమేశ్వరి ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మా జీ సర్పంచ్ బుర్ర సురేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లో ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తను కలిసి ఈ ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8న ఉదయం గణపతి పూజ, గురు పూజ, స్వస్తి వచనము ఉంటాయన్నారు. 9న సాయంత్రం అగ్ని మతనం అగ్ని ప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి యాగం, జలధివాసం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, 20న శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి యంత్ర ప్రతిష్ఠ ఉంటుందన్నారు. 12న దేవత పూజ, రేణుక జమదగ్ని కళ్యాణం, హారతి తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం ఐదు గంటలకు సామూహిక బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల తోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్, కిష్టా గౌడ్ ఉన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య మహామంత్ర హోవనము

- అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహాపూజలు
- అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్



నవతెలంగాణ-శివ్వంపేట

అత్యంత శక్తిపీఠాలలో ఒక్కటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, అఖిలేష్ పండిత్ బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధఫలాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించారు. అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అమ్మవారి మహామంత్ర హోవనంలో బగలాముఖీ ట్రస్టు సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, విగ్రహదాతలు రమ, తిరుపతిరెడ్డి దంపతులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధికార సభ్యులు సూర్యం కుమార్ గౌడ్‌తో పాటు డాక్టర్ సంద్ర సుదర్శన్ దంపతులు, రాజీపేట కిషన్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆధునికయుగంలో అసమానతలు ఉండొద్దు

నవతెలంగాణ-శివ్వంపేట

సమాజములో ప్రతి ఒక్కరు కూడ సమానమేనని, ఆధునిక యుగంలో ఎవరిపట్ల కూడ అసమా నతలను పాటించొద్దని తహసీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలతో శుక్రవారం మండలం లోని గంగాయిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనిలో పౌర హక్కుల దినోత్సవాన్ని మండల అధికారులు నిర్వహించా రు. ఈ సందర్భంగా మండల గిర్ధవర్ కిషన్ మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాలు, కులాలు సమానమేనని ఎవరిని కూడ కించపరచడం, అవమానించడం చేయడం మంచి పద్దతి కాదన్నారు. మనం హైటెక్ యుగంలో ఉన్నా మని అందరిని సమానంగా చూడా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాలలో ఏదైనా ఒక కులాన్నిగాని, మతాన్నిగాని ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కులాలను, మతాలను కించపరిచే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యామ ల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ తాటి పవన్ గుప్త,హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి, కానిస్టేబుల్ విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-శివ్వంపేట

భగవంతుడు తనకిచ్చిన సంపాదనలో కొంత ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నామని, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని దాతలు గూ డూరు రాజ్యం బిక్షపతి యాదవ్, మంజుల దంపతులు అన్నారు. గూడూరులోని పురాతన శ్రీసోమేశ్వరాలయానికి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడ ఆధ్యాత్మికతో పాటు దైవ చింతన కలిగి ఉండా లన్నారు. సోమేశ్వరాలయంలో ప్రతి సంవత్సరం శివపా ర్వతుల కళ్యాణం నిర్వహించుకునేందుకు వీలుగా స్వామి వారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అందజేసిన బిక్షపతి యాదవ్ దంపతులను ప్రసాద్ ట్రస్టు చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, సూర్యం కుమార్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర శర్మ అభినందించారు. ఉత్సవ విగ్రహలను అందించిన దాతలకు గూడూరు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అంగన్వాడీ టీచర్‌లకు సన్మానం



ఐసిడిఎస్ రామయంపేట్ ప్రాజెక్టులోని వెల్దుర్తి మండల పరిధిలో అంగన్వాడి టీచర్లు దేవలత, దామరంచ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మిలను శుక్రవారం సన్మానించారు. 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని మండల పరిధిలోని యశ్వంతరావుపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సన్మానించారు. రెండు సెక్టార్ల అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో టీచర్‌గా 20 సంవత్సరాలు సేవలందించి ఎందరో చిన్నారులకు అక్కున చేర్చుకున్నామన్నారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లల అలన పాలనతో పాటు గర్భిణీ బాలింతలకు ఐసిడిఎస్ ద్వారా అందించే ఆహారాన్ని అందిస్తూ పై అధికారుల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా విధి నిర్వహణలో ఉన్నామన్నారు. గ్రామస్తుల మన్ననలు పొందుతూ పై అధికారుల దీవెనలు, తోటి అంగన్వాడి టీచర్ల సాన్నిహిత్యం విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మితో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ప్రారంభం

- విశ్వ మానవ సంక్షేమ సంఘం ఫౌండర్ మస్తాన్ రావు





బాగా కష్టపడి చదివి, జీవితంలో రాణించేలా విద్యార్థులు ఎదగాలని విశ్వ మానవ సంఘం ఫౌండర్ మస్తాన్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ప్రపంచంతో పోటీపడే విధంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు, ఆదర్శమైన వ్యక్తుల పుస్తకాలు చదవాలన్నారు. చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విద్యార్థులు ఉండాలన్నారు. ఎక్కడ అన్యాయం, అవినీతి జరిగినా ముందుగా స్పందించే లక్షణం కలిగి ఉండాలన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మన ఇంటిని ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ రోజుల్లో విద్య అనేది కార్పొరేటీకరణ అయినా నేపథ్యంలో పేద విద్యార్థులకు చదువు అందని పరిస్థితి ఉందన్నారు. చదువుకోవాలని ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక భారం వల్ల పిల్లల తల్లిదండ్రులు కూడా విద్యకు దూరం చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తును తల్లిదండ్రులు ఆర్థిక భారం వల్ల చదివించలేక పోతున్నారన్నారు. లక్షల ఫీజులు కట్టి చదువుకోలేని పరిస్థితిలో ఈరోజులు ఉన్నాయన్నారు. వ్యాపార మయంగా మారిన విద్యను కొనలేని పరిస్థితిలో పేద విద్యార్థులు ఉన్నారన్నారు. కాబట్టి వాళ్లందరి గురించి ఉచితంగా ట్యూషన్ ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వారిని బాగా చదివించి, గొప్ప స్థాయిలో ఉంచే బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ప్రతిరోజు మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల వరకు 2 గంటల పాటు ఈ ట్యూషన్ నిర్వహించడం మంచి పరిణామమన్నారు. యల్. కె. జి నుంచి 10వ తరగతి వరకు పిల్లలకు ఈ ట్యూషన్ చెప్పడం జరుగుతుందన్నారు. కావున పేద విద్యార్థులు ఈ ఉచిత ట్యూషన్ ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ మానవ సంక్షేమ సంఘం సభ్యులు సోమయ్య, కేవలం కిషన్ విజ్ఞాన కేంద్రం ఉపాధ్యాయురాలు రేణుక, నిర్వాకులు కోరింకల మల్లేశం, సత్యం, సంతోష్ రాణి, ట్యూషన్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- టీయూఎఫ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులు



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అందె అశోక్, అంబటి అంజయ్య గౌడ్, బండోజు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీసు నుంచి పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ఉద్యమకారులు కేసుల పాలై జైలు జీవితాలు గడిపి ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యమకారుల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డు తోపాటు ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఎండీ. జహూరుద్దీన్, తౌట రమేష్, గజ్జల సురేందర్, మ్యాక యాదయ్య, అంజయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవి.. ఎదగాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వారి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సంచార పుస్తక ప్రదర్శనలో భాగంగా మల్టీపర్పస్ హైస్కూల్‌లో సంచార పుస్తక ప్రదర్శనను జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలలు పుస్తకాలు చదవాలి, ఎదగాలి అంటూ బాలల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరమని, అందుకు ఇట్టి సంచార పుస్తక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిద్దిపేట పట్టణంతో పాటుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో మార్చి2 వరకు సంచార పుస్తక ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీటీ రీజినల్ మేనేజర్ డాక్టర్ పతిపాక మోహన్, సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్, మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లపై ఆశలు ఆవిరి

- ప్రాణాలు వదులుతున్న పేదలు



నవతెలంగాణ-గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ఎన్నో ఆశలతో ప్రారంభం నుంచి ఎదురుచూస్తున్న నిరుపేదలకు అడియాశగా మారుతుంది. చివరకు ప్రాణం పోయే లోపు మాకు ఒక ఇల్లు ఉందని చెప్పుకొనేందుకు ప్రయత్నం చేస్తున్న. అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా పేదలు కంటి నిండా ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు చూడలేకపోతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న పేద లబ్ధిదారులు ఒక్కొక్కరు ప్రాణాలు వదులుతున్నారు.

గజ్వేల్ పట్టణంలో రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం2016 నిర్మాణం చేపట్టి 2018లోపు 1250 ఇండ్లను గజ్వేల్ మున్సిపల్ పరిధిలో సంగాపూర్ వద్ద నిర్మాణం పూర్తి చేశారు. అదే సమయంలో ఎన్నికలు రావడంతో ఎన్నికల తర్వాత నిరుపేదలకు అందుతున్నాయని అందరూ ఆశించారు. ఆగుతూ సాగుతూ ఇండ్లను లాటరీ వరకు తీసుకొచ్చారు. లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరుతుందని భావించారు. కన్న కలలు నెరవేరక ముందే రెండు నెలల క్రితం గజ్వేల్ చెందిన ఆరెకటికే సామాజిక వర్గానికి చెందిన నాగుబాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. కోట మైసమ్మ ఇందిరాపార్కు రోడ్డు విస్తరణలో ఆమె ఇల్లు కోల్పోవడం వల్ల కూలిపోయిన ఇంట్లోనే జీవనం సాగిస్తున్నారు. రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షానికి చలికి ఆమె చనిపోయింది. పక్షం రోజుల క్రితం అద్దె భవనంలో 25 ఏండ్లుగా ఉంటున్న భీష్మ చారి ఇటీవల కాలం చేశారు. సొంత ఇల్లు లేకపోవడం వల్ల ఆయన అద్దె కొంటున్న ఇంటి యజమాని అంత్యక్రియలకు ఒప్పుకోక స్మశాన వాటికకు తీసుకుపోయి అక్కడ ఆయనను అంత్యక్రియలు చేశారు. ఇద్దరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఇల్లు ఇవ్వలేకపోయారు. లాటరీ ద్వారా దక్కిన ఇండ్లను తమకు కేటాయించాలని గంటల తరబడి అంబేద్కర్ చౌరస్తాలో లబ్ధిదారులు ధర్నాలు, రాస్తారోకోలు చేసిన అధికారులు పట్టించుకోలేదు.

2018 నుంచి 2023 వరకు మూడు జాబితాలు..

డబుల్ బెడ్ ఇండ్లు పూర్తయి లబ్ధిదారులకు ఇచ్చేందుకు 2018 నుంచి 2023 వరకు మూడు జాబితాలను అధికారులు, అప్పటి అధికార పార్టీ నాయకులు తయారుచేసి నిర్లక్ష్యం చేశారు. గత ప్రభుత్వంలో 1250 ఇళ్లను నిర్మించింది. ఒక్కొక్క బ్లాక్లో పై అంతస్తులు నాలుగు కుటుంబాలు కింది భాగంలో నాలుగు కుటుంబాలు ఉండేలా ఎనిమిది ఇళ్లను నిర్మించారు. లబ్ధిదారుల నుంచి 4106 దరఖాస్తులను గాను 3518 మందిని తీసుకొని సర్వే చేశారు. 2023 ఫిబ్రవరి 3న 1118 ముందు జాబితాను పేర్లతో ప్రకటించారు. అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించగా 1389 పేర్లను మరో జాబితాను విడుదల చేశారు. లక్కీ డ్రా రోజున అప్పటి ప్రతిపక్ష పార్టీల ఆందోళనలతో వాయిదా వేశారు. కొత్తగా మరో 300 మందిని ఇల్లు కావాలని దరఖాస్తులు చేసుకున్నారు. అసలైన పేదలను గుర్తించామని 1550 మంది పేర్లతో జాబితాను మరోసారి విడుదల చేశారు. ఇందులో ఇందిరాపార్క్ ఇతర రోడ్ల విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారిని పక్కకు పెట్టి 1100 మంది లబ్ధిదారులను లాటరీ పేరిట 2023 మార్చి 21న లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. 2023 డిసెంబర్ 4 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కథ మొదలుకొచ్చింది. లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన జాబితాను నిలిపివేశారు. దీంతో కొందరు బలవంతంగా డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్లిపోయారు. అప్పటికే మల్లన సాగర్ నిర్వాసితులకు ఇల్లు కేటాయించి అందులో ఉంచారు. తమ ప్యాకేజీ, సమస్య పరిష్కారం వరకు ఇల్లు కాళీ చేయలేమని నిర్వాసితులు అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

ఈ లొల్లిల మధ్య..

ఈ లొల్లిల మధ్య పేదలకు ఇల్లు దక్కి అద్దే దిగయేతట్లుందని నిరుపేదలు కుమిలి పై ప్రాణాలు వదులుకుంటున్నారు.

కమ్మరి వృత్తి దారులు భీష్మాచారి సొంతిల్లు చూడకుండానే కన్నుమూశారు. తూప్రాన్ మండలం రావెల్లికి చెందిన తంగేళ్ల పల్లె (45) 25 ఏళ్ల క్రితం గజ్వేల్ కొచ్చి స్థిరపడ్డారు. భార్య భాగ్యలక్ష్మి ఇద్దరు కుమారులతో అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. అనారోగ్యానికి గురై నెల నెల మాత్రలు తెచ్చుకునేందుకు స్తోమత లేక ఇబ్బంది పడ్డారు. వ్యాధి ముదిరి ములుగు ఆల్వేం ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు వదిలారు. గత ప్రభుత్వంలో గజ్వేల్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఆయనకు లాటరీ పద్ధతిలో ఇల్లు మంజూరి అయింది. అందులో మల్లన్న సాగర్ నిర్వాసితులు తాత్కాలికంగా నివాసం ఉంటున్నారు. చందాలు వేసి అంత్యక్రియలు చేశారు. గజ్వేల్ పట్టణంలో ఇలాంటి సంఘటనలు రోజురోజుకు చోటు చేసుకుంటున్నాయి.

కార్యకర్తను పరామర్శించిన హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 100ఓట్ల ఇంచార్జి శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి కింద పడి రెండు కాళ్ళు విరిగి, సిద్దిపేట మురళి కృష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శ్రీనివాస్‌ను పరామర్శించారు. అధైర్య పడొద్దని అండగ ఉంటానని భరోసానిచ్చారు. తన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

నిరుపేద వైద్య విద్యార్థినికి ల్యాప్టాప్ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిది లోని చేబర్తి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి చాట్లపల్లి కృష్ణ వేణికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్నేహ సభ్యులు లయన్ టి.సాయిరాం వారి సోదరులు విజయ సారథి అమెరికా , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ ఉపాధ్యాయురాలు కవిత, సహకారంతో రూ.70 వేల విలువైన ల్యాప్టాప్‌ను శుక్రవారం లయన్స్ ఇంటర్నేషనల్ 320డీ లయన్ అమర్నాథ్ రావు, లయన్ సాయిరాం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తండ్రిని కోల్పోయిన నిరుపేద వైద్య విద్యార్థిని కృష్ణవేణికి ఉన్నత చదువుల కొరకు ల్యాప్ టప్ అవసరం ఉందని గుర్తించిన మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయులు, లయన్ రమణారావు, శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి . వెంకటేశం , ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, భూజాత, వందన, రమేష్ పద్మారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-వర్గల్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల ంలోని గౌరారం రాజీవ్ రహదారి దగ్గరలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ టీచర్స్ కాలానికి చెందిన శ్యామ్ బహదూర్ సింగ్(41), చందు యాదవ్, సాయి కుమార్‌లు కలసి రాయపోల్ నుంచి మేడ్చల్ కి వెళ్తుండగా శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో హైదరాబాద్ వైపు నుంచి వస్తున్నా ట్రక్ ఎండికేటర్ వేయకుండా మామిడ్యాల కామన్ వైపు మలుపు తిరగగా కారు ట్రక్ ఢీ కొట్టింది. కార్‌ని డ్రైవ్ చేస్తున్న చందు యాదవ్, సాయి కుమార్ లకు తీవ్రగాయాలు అయ్యాయి. వెనకాల కూర్చున్న శ్యామ్ బహదూర్ కి తలకి బలమైన గాయం తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. గాయాలైన ఇద్దరు వ్యక్తులను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి భార్య సంగీత సింగ్ ఇచ్చన ఫిర్యాదు మేరకు ట్రక్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులుగా ఎర్రం శివశంకర్



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ యూత్ నూతన కార్యవర్గం 2025 ఏడాదికి వాసవి క్లబ్ యూత్ అధ్యక్షునిగా ఎర్రం శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా పుల్లూరి మహేష్, కోశాధికారిగా మాంచాల దుర్గాప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికలా అధికారులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, ఐపీసీ పుల్లూరు శివకుమార్‌లు తెలిపారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ.. గతంలో పనిచేసిన అధ్యక్షులను ఆదర్శంగా తీసుకొని, ప్రజలకు అవసరమున్న సేవా కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్మెన్ పుల్లూరి శశాంక్, జోన్ చైర్మెన్లు కొండూరు మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫైయర్ అందజేత





నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు తాగునీటి కోసం పూర్వ విద్యార్థులు వాటర్ ప్యూరిఫై యర్ అందించడం హర్షించదగ్గ విషయమని ఎంఈఓ నర్సయ్య, గతంలో పనిచేసిన ఎంఈఓ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2010-11 పూర్వ విద్యార్థులు పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు సహకరించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. గతంలో పని చేసిన యాదవ రెడ్డి, రాజిరెడ్డి ఉపాధ్యాయుల చేతుల మీదుగా వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఇందుకు సహకరించిన పాఠశాల యాజమా న్యానికి మా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

ఉద్యమకారుల గొంతుక సుదర్శన్ రావుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వినయ్ కుమార్



నవతెలంగాణ-దుబ్బాక

50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షతో తొలి, మలి దశ ఉద్యమంలో పాల్గొన్న 1969 తెలంగాణ ఉద్యమకారుల జనరల్ సెక్రెటరీ దుచ్చుర్ల సుదర్శన్ రావుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అదే ఆయనకిచ్చే నిజమైన గౌరవం అని యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పడాల వినయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధి లచ్చపేట వార్డులో వారు మాట్లాడుతూ.. సుదర్శన్ రావుకు కాంగ్రెస్ పార్టీతో సత్సంబంధాలు కలిగివుండడమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. సుదర్శన్ రావును ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, ఓబీసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ తాండ్ర శ్రావణ్ కుమార్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధాత్రిక విజయ్ కుమార్, మాలి సత్తయ్య, మహమ్మద్ అఫ్సర్ పలువురున్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో వే ణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు స్పందించడం శుభపరిణామమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో యూనియన్‌కు మంచిపేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం చెప్యాల కిషన్, శనిగరం కృష్ణరాజు, మహమ్మద్ అరీఫ్‌లు నూతన సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు మొగిళిపాలెం కృష్ణరాజు, ప్రధాన కార్యదర్శి బోగ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ పవిత్రతను దెబ్బతీసిన ధర్మకర్తపై చర్యలు తీసుకోవాలి

- గొర్రెల మేకల పెంపకం దారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-కొమురవెల్లి

గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రాంగణంలో వేసిన పెద్దపట్నంపై పాదరక్షలతో తిరిగిన ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అధికారులకు ధర్మకర్తను తొలగించాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఆలేటి యాదగిరి మాట్లాడుతూ.. గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్నకు మహాశివరాత్రి రోజు ఒగ్గు పూజారులు (పసుపు) బండారితో పెద్ద పట్నం వేసి మల్లన్న కళ్యాణాన్ని జరిపిస్తారని, ఈ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో పోలీసులు సైతం పాదరక్షలు లేకుండా దేవాలయం సంప్రదాయాన్ని పాటిస్తారన్నారు. ఆలయ ధర్మకర్త ఉన్నతమైన స్థానంలో ఉండి దేవాలయ సాంప్రదాయాన్ని కాపాడాల్సింది పోయి చెప్పులు వేసుకుని చేతిలో కర్ర పట్టుకొని భక్తులను బెదిరించి గొల్ల కురుమల, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గొల్ల కురుమలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దాసరి మహేష్, నంగి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యానికేతన్ హైస్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని విద్యానికేతన్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించినారు. కౌన్సిలర్లు తస్లీమ్ బేగమ్-అబ్దుల్ మొయిజ్, పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల వంటలు, స్వీట్స్ వారు స్వయంగా తయారు చేసి, వాటిని ప్రదర్శించి అమ్మడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏ పని చేయాలనుకున్నా, ఏ పని చేస్తున్న వారినైనా, ఎప్పుడూ కూడా తక్కువ చేసి చూడకూడదని, అలాగే ఎంతో శ్రమతో నైపుణ్యంతో పండించి తయారు చేసే ఆహారాన్ని ఎప్పుడు కూడా వృధా చేయకూడదని, అన్ని ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసుకోవడం ద్వారా పోషక విలువలను నాణ్యతను కోల్పోకుండా ఉంటాయని, అలాగే వ్యాపారం చేసే విధానం అందులో లాభనష్టాలను గురించి తెలియజేయడమే ఈ ఫుడ్ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశం అని కౌన్సిలర్ తస్లీమ్ బేగమ్-మొయిజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గోపి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు

- మండల విద్యాధికారి వెంకటరాములు
- ఎర్రవల్లి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

























నవతెలంగాణ-మర్కుక్

సైన్స్ విద్యార్థుల సైన్స్‌పై అవగాహన కలిగి, సృజాత్మకతను పెంపొందించుకోని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించు కోవాలని మర్కుక్ మండల విద్యాధికారి ఎ.వెంకటరాములు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమికోన్నత పాఠశాల ఎర్రవల్లిలో వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, మాజీ సర్పంచ్ భాగ్య భిక్షపతి, మాజీ ఎంపీటీసి ధనలక్ష్మి కృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఓంకార్ రాధా కృష్ణ, విజయ, కనకారావు, సుహా, అన్నపూర్ణ, కవిత సంధ్య, మనీషా, విద్యార్థులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట: జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించామని ప్రధానోపాధ్యాయురాలు అంజలి తెలిపా రు. శుక్రవారం మండలంలోని గణపురం ఉన్నత పాఠశా లలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థు లు అధిక సంఖ్యలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించారు. సైన్స్ డయాగ్రమ్స్‌ను పాఠశాల వరండాలో పటాలను వేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు ఉప న్యాస పోటీలు, ఎస్సే కాంపిటీషన్, క్విజ్ కాంపిటీ షన్ పోటీలను నిర్వహించామన్నారు. వివిధ శరీర అంతర్భాగాల స్ట్రక్చర్స్‌ను విద్యార్థులు వివరించారని అన్నారు. ఐదు అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. దాదాపు150 ఎగ్జిబిట్లను విద్యార్థు లు ప్రదర్శించారు. చంద్రయాన్, మంకీ గన్, కాళేశ్వరం ప్రాజెక్ట్ నమూనా లాంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ విజ్ఞానం ప్రతి విద్యార్థికి అవసరమని, విజ్ఞాన శాస్త్రాన్ని ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని తెలిపారు. తర్వాత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్యామ్ కుమార్, మమత, శిరీష పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో.. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డాక్టర్ సివి రామన్ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త జన్మదిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు బాల సరస్వతి, పద్మావతి, అరుణబాయి, కృష్ణవేణి, శ్రీలత, హుమెరా ఫాతిమా, జాఫర్ ఖాన్, గాయత్రి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు గత రెండు రోజుల నుంచి ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ కార్యక్రమాలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు తదితర విషయాలపై సుమారుగా 120 పరిశోధనలు ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభ, అశోక్ రెడ్డి, సుజాత, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందని అక్బర్‌పేట-భూంపల్లి మండల విద్యాధికారి అంజయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం 'జాతీయ సైన్స్ డే' సందర్భంగా మండలంలోని రామేశ్వరం పల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల చే ఏర్పాటు చేసిన 'సైన్స్ ఎగ్జిబిషన్' ను కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్ రెడ్డితో కలిసి ఎంఈఓ అంజయ్య పరిశీలించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నీలం శ్రీనివాస్, టీచర్లు మాడుగుల శ్రీనివాస్, నర్మదా, ఇస్మాయిల్, కూరాకుల శ్రీనివాస్, అమృత, జోహాన్, మౌనిక పలువురున్నారు.

ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్‌లో.. పర్యావరణం, ప్రకృతిలో జరిగే మార్పులు తెలుసుకునేం దుకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుం దని, శాస్త్రీయ ప్రపంచ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని హెచ్ఎం సాదత్ అలీ కోరారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలో ని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గాయత్రి వివేకానంద విద్యాలయంలో.. విస్తృతమైన పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు జరిగినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని హెచ్ఎం రేపాక విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా దుబ్బాక మున్సిపల్ కేంద్రం లోని గాయత్రి వివేకానంద విద్యాలయంలో విద్యార్థులచే పలు సైన్స్ ఎగ్జిబిట్లతో ప్రదర్శన చేయడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం భాస్కర్ రెడ్డి అభినంది స్తూ. బహుమతులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పలువురున్నారు.

నవతెలంగాణ-వర్గల్: మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు రామన్ జీవిత చరిత్ర, సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రామన్ జీవిత చరిత్రను డాక్యుమెంటరి రూపంలో విద్యార్థులకు చూయించారు. ఈ వేడుకల్లో వర్గల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కస్తూర్బా గాంధీ విద్యాలయ విద్యార్థులు, సెయింట్ మెరిస్, విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను సైన్స్ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ రమేష్ అనుచూరి, సైన్స్ విభాగం అధ్యాపకులు లత, సురేందర్, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : పరిశోధనలు, ప్రయోగాలు ఎప్పుడూ సమాజ ఉన్నతికి పాటు పడాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి.మహేంద్రం అన్నారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం చేర్యాల మండలం అర్జున్ పట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేంద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుదారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ పరికరాల ప్రదర్శన, మైండ్ మెమరీ గేమ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థి వైష్ణవి సీవీ రామన్ వేషధారణ అద్భుతంగా ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయ బృందం మహేంద్రం తో పాటు విద్యార్థి వైష్ణవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ఎంఆర్ మూర్తి, యశోద, అశోక్, గంగాప్రసాద, కులకర్ణి, సరిత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కడవేరుగు పాఠశాలలోఘనంగా సైన్స్ దినోత్సవం.. మండల పరిధిలోని కడవేరుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ముగ్గులు, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్ రావు మాట్లాడుదారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.రమేశ్. లింగయ్య రామకృష్ణ, కాంతి కృష్ణ, సాజీదా, అరుణ, ప్రీతి, సి ఆర్ పి రవీందర్, రమేశ్,చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను గుర్తించేందుకు సైన్స్ దినోత్సవం ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయులు పి. అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుడికం దుల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్సు దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుదారు. ఈ సందర్భంగా విద్యార్థు లను సైన్సు ఉపాధ్యాయులు హనుమారెడ్డి, బిక్షపతి విద్యా ర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు నాగిరెడ్డి, వేణుమాధవ్, కనక రాములు, రవీందర్ రెడ్డి, శివయ్య, భాస్కర్ రెడ్డి, సీఆర్పీ వెంకటస్వామి, లావణ్య, అనసూయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్: శాస్త్ర విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాదిని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, బేగంపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ భారతీయుడు శాస్త్ర విజ్ఞానాన్ని వ్యాప్తికి కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తోడ్పడాలని,ప్రకృతిలో భాగమైన జంతు, జీవాలను,వన్య ప్రాణులను, అడవులను పరిరక్షించాలని పేర్కొన్నారు.కాబట్టి శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రోత్సహిద్దాం. శాస్త్రీయ ఫలాలను భావితరాలకు అందిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, భాస్కర్ రెడ్డి, దివాకర్, వసంత, సీఆర్పీలు యాదగిరి, స్వామి గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం కోసం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానాన్ని ప్రాథమిక స్థాయి నుంచి పెంపొందించాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కొండపాక, కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో చిన్న కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే సందర్భంగా శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు శాస్త్ర విజ్ఞానంపై పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని దానిని అందుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. సులభమైన పద్ధతుల్లో సైన్స్ పై అవగాహన పెంపొందేలా చిన్న చిన్న ప్రయోగాలు విద్యార్థులకు అందించాలని తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జై జవాన్...జై కిసాన్ నినాదాలతో జై విజ్ఞాన్ అనే నినాదం రావాలి

ఇస్రో శాస్త్రవేత్త దాక్టర్ వి. సురేందర్



నవతెలంగాణ-సిద్దిపేట : జై జవాన్...జై కిసాన్ నినాదాలతో జై విజ్ఞాన్ అనే నినాదం రావాలని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ వి.సురేందర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ దేశంలో జై జవాన్,జై కిసాన్ నినాదాలతో జై విజ్ఞాన్ అనే నినాదం ఆవశ్యకతను తెలియజేశారు. విజ్ఞాన శాస్త్రంలో వస్తున్న మార్పులను నిరంతరం గమనిస్తూ, యువ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఉన్న అవకాశాలను వివరించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియన్ అసోసియేషన్ ఫిజిక్స్ టీచర్స్ సౌజన్యంతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పి అయోధ్య రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం, సైన్స్ విభాగాల అధిపతులు ఎం శ్రీధర్, వి. రోహిని, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రాణి, డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ జి శ్రీనివాఎస్ రెడ్డి, డాక్టర్ శైలజ, సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలో పర్యటించిన పురపాలక సంఘాల కమిషనర్లు




నవతెలంగాణ-సిద్దిపేట

పురపాలక శాఖ సంచాలకులు శ్రీదేవి ఆదేశాలమేరకు పట్టణంలో 11 పురపాలక సంఘాలకు సంబంధించిన కమిషనర్లు , అధికారులు పర్యటించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. సేంద్రియ ఎరువు తయారీ విధానం, డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ల ,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యచరణలో విజయవంతమైన మున్సిపాలిటీలను సందర్శించాలని సిడి ఎంఏ ఆదేశాలతో వారు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ, వచ్చిన చెత్తను ఏ విధంగా సేంద్రియ ఎరువుగా మార్చడం, పొడి చెత్తను ఎలా వేరు చేయడం లాంటి అంశాలను వివరించినట్లు తెలిపారు. ఆ ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది హేమలత, ప్రేరణ , హన్మంత్ రెడ్డి, వనిత,11 పురపాలక సంఘాల కమిషనర్ లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవు


-7మందికి రూ.7వేల జరిమాన
-గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడిపిన 7మందికి జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యా యన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం తాగి వాహనాలు నడిపిన 7 మందికి,రూ.7 వేలు వజరిమాన విధించామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 7మందికి రూ.7వేలు జరిమాన విధించారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మొదటి వార్డుకు చెందిన మున్వర్ ఉస్సేన్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. గురువారం హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మున్వర్ ఉస్సేన్, విషయం తెలిసుకున్న చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీయోద్దిన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి


నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో పర్యటిస్తూ మున్సిపల్ సిబ్బంది సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మున్సిపల్ పరిధిలో వార్డు లో మురికి కాలువలు, రోడ్లు శుభ్రం చేస్తున్నమన్నారు. అంతేకాకుండా తడి పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరిం చాలన్నారు. వార్డుల్లో చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటికి వచ్చే మున్సిపల్ చెత్త బండికి ప్రజలు సహకరించాలన్నారు. ఇంటి బిల్లులు, నల్ల బిల్లులు, ట్రేడర్స్ వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

ఘనంగా మహాదేవుని రథోత్సవం ఊరేగింపు

నవతెలంగాణ-రాయపోల్

మహాదేవుని కళ్యాణ మహోత్సవం ముగిసిన తర్వాత రామారం గ్రామంలో అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహిం చారు. రామారం గ్రామంలో మహాదేవుని కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. గత 3 రోజులుగా నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివ పార్వ తుల కళ్యాణ మహోత్సవం వేదపండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహిం చారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయం వద్ద జాతర జరిగింది. శుక్రవారం భక్తిశ్రద్ధలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివపార్వతులను రథం పై ఊరేగించారు. గ్రామ ప్రజలు ఊరేగింపులో పాల్గొని హారతులు ఇస్తూ, మహిళల కోలాటాలతో చిన్నారులు పెద్దలు నృత్యాలతో ఉల్లాసంగా పాల్గొని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో రాయపోల్, రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత వారి సంయుక్త ఆధ్వర్యంలో శకుంతల, రాంరాజేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు గట్టు శ్రీనివాస్, అపర్ణ దంపతుల వారి ఆర్థిక సాయంతో నిరుపేదలు అనూష వివాహానికి పుస్తె, మట్టెలు, చీర అందించినట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ చకిలం రవి, పీఎస్‌టీలు మురంశెట్టి కుమార్, చిగుళ్ళపల్లి మంజుల, చిగుళ్లపల్లి సత్యనారాయణ, ధనలక్ష్మి, బెజగాం రూపా, రమేష్ , గ్రీటింగ్స్ చైర్మెన్ మర్యాల వీరేశం, గరిపల్లి రజని, గట్టు గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన రాయపోలు విద్యార్థి

నవతెలంగాణ-రాయపోల్


సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, పీడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే సౌత్ జోన్ జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన విద్యార్థి పి.అరవింద్ ఉన్నాడని వారు తెలిపారు. అనంతరం విద్యార్థి అరవింద్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశించారు.

త్రి లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన చెరుకు

నవతెలంగాణ-తొగుట : మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో త్రి లింగేశ్వర ఆలయాన్ని కాంగ్రెస్ దుబ్బాక నియోజ కవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దేవునూరి పోచయ్య, బుర్ర నర్సింలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి


-గజ్వేల్‌లో రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఐఓసీ వద్ద రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలను జిల్లా అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుండగా, గత ఏడాది కాలంలో వివిధ సందర్భాల్లో క్రీడలను నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ జాతుతున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారేనని గుర్తుచేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు, యువత, విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడికి మాతృ వియోగం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండల అధ్యక్షులు దామర కుంట మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్ తల్లి రాజబోయిన ఎల్లమ్మ (72) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో వివిధ రాజకీయ నాయకులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ ఒంటేరు డా.యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాపరెడ్డి, మర్కుక్ మాజీ ప్రజాప్రతినిధులు ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొద్దు తిరుగుడు పంట కొనుగోలు ఎప్పుడు..?





- ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రాలు
- తక్కువ ధరకే రైతుల అమ్మకాలు
- ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పొద్దుతిరుగుడు పంట చేతికి వచ్చి, విత్తనాలను అమ్ముకుందామంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో పండిన పంటను రైతులు తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దక్కని మద్దతు ధర...

జిల్లాలో 11200 ఎకరాల్లో రైతులు పొద్దుతిరుగుడు పంటను వేశారు. ఒక ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు పొద్దుతిరుగుడు గింజలు వస్తాయి. ప్రభుత్వం క్వింటాలకు రూ.7280 మద్దతు ధరను ప్రకటించింది. కానీ పంట చేతికి వచ్చి పంటను అమ్ముకోవడానికి రైతులు వ్యవసాయ మార్కెట్లలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లను చేపట్టకపోవడంతో అక్కడ వ్యాపారస్తులు రూ.4800 నుంచి 5200 క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీంతో సుమారుగా రూ.2000 నష్టపోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. నూనె పంటలను ప్రోత్సహించే ప్రభుత్వం, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. గతంలో జిల్లాలో ఆరు కేంద్రాల నుంచి పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈసారి కూడా మార్కెట్ యార్డుల్లో షెడ్‌లు ఉన్న ఐదు కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.


మార్చి మొదటి వారంలో ప్రారంభించే అవకాశం

పొద్దు తిరుగుడు పంటను గతంలో మార్చి రెండో వారంలో కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించేది. ఈసారి మార్చి మొదటి వారంలోనే కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభిస్తు న్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఎప్పుడు అనుమ తులు వస్తే అప్పుడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాము. రైతులు తక్కువ ధరకు పంటను అమ్మి నష్టపోవద్దు. జిల్లాలో ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాము.

-క్రాంతి, మార్కెడ్ జిల్లా అధికారి.

ప్రభుత్వం నూనె దినుసులను పండించాలని, వారికి ఎలాంటి సాయం అయినా చేస్తామని రైతులను కోరుతుంది. ప్రతి ఇంట్లో ప్రతిరోజు నూనె లేనిదే వంటలు వండడం అసాధ్యం. అలాంటి మంచి నూనెను ఇతర దేశాల నుంచి ప్రస్తుతం మన దేశం దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి మన దేశంలోనే నూనె విత్తనాల పంటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండించాలని రైతులను ప్రోత్సహిస్తుంది. కానీ పంట పండించిన రైతులు పండించిన నూనె దినుసు పంటలను కొనుగోలు కేంద్రాల ప్రారంభించ కుండా, ప్రభుత్వం కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడంతో రైతులు నష్టపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కొనుగోలాను ప్రారంభించి ఆదుకోవాలని రైతులు కొరుతున్నారు.

ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



ప్రభుత్వం పొద్దుతిరుగుడు పంటను వెంటనే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. బయట వ్యాపారస్తులు తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. పంట చేతికి వచ్చి అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధర కైనా వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తిరుపతి రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు.

ఓటి నిర్మాణం చేపడితే ఆందోళన చేస్తాం

- కమలాయపల్లి ఓటి నిర్మాణం విరమించుకోవాలి
- నంగునూరు మండల రైతులను ఆదుకోవాలి
- ఇరిగేషన్ ఎస్ఈకి వినతి పత్రం అందజేసిన రైతులు



నవతెలంగాణ-నంగునూరు

ధూళిమిట్ట మండల పరిధిలోని కమలాయ పల్లి వద్ద ఓటి నిర్మాణం చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలియడంతో నంగునూరు మండలంలోని 10 గ్రామాల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని శుక్రవారం సిద్దిపేట జిల్లా ఇరిగేషన్ ఎస్ఈకి 10 గ్రామాల రైతులు ఓటి నిర్మాణం విరమించుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. కమలాయపల్లి ముందు నుంచి పైప్ లైన్ ముందు నుంచి ఓటి నిర్మాణం చేపట్టి డి-3 కాలువకు అనుసంధానం చేయడం వలన రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా కమలాయ పల్లి, అర్జున పట్ల, జాలపల్లి, ధూళిమిట్ట గ్రామాలకు నీరు అందుతాయన్నారు. ఇప్పటికే ఈ గ్రామాలకి తపాస్ పల్లి ద్వారా ఆయకట్ట స్థిరీకరణ జరిగిందని, ఇప్పుడు ఓటి చేపట్టడం వలన నంగునూరు మండలం లోని 10 గ్రామాలు మైసంపల్లి, అంక్షాపూర్, ఖానాపూర్, నాగరాజు పల్లి, నంగునూరు, అక్కెనపల్లి, ఘనపూర్, కొండంరాజ్ పల్లి, గట్ల మల్యాల, ఖాతా గ్రామాల రైతులకు నష్టం జరగనుందని ఓటి నిర్మాణం విరమించుకొని నంగునూరు మండలం లోని 10 గ్రామాల రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో తీవ్ర ఆందోళన చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పురేందర్, కిష్టారెడ్డి, నాగేందర్, అజ్జు, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్య ప్రవేటీకరణను వ్యతిరేకిద్దాం

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డీబీఎఫ్ నాయకులు దాసరి ఎగొండ స్వామి, బ్యాగరి వేణు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలంలో పలు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ నిలబెట్టుకొవాలని, ప్రభుత్వ విద్యను పరిరక్షించుకుందామని, నాణ్యమైన సమాన విద్యను అందించాలని, విద్య ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దామని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చెసిందన్నారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయని పేర్కొన్నారు అన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక తేల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు మైసయ్య, తుమ్మ బాల్ నర్సింలు, దార మల్లేశం, గద్ద భూమవ్వ, కొప్పు లక్ష్మీ, పెర్క లక్ష్మీ, సిద్దం నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వారికి కౌన్సిలింగ్



నవతెలంగాణ-చేర్యాల

మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐ ఎల్. శ్రీను కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్‌తో చెక్ చేయగా 28 మంది మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రావడంతో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మీకు, మీ ఎదుటి వారికి కూడా ప్రమాదమని అన్నారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా కృంగదీస్తుం దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచిం చారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా సంబంధిత సర్టిఫికెట్స్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 28 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ మానసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

- మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్



నవతెలంగాణ-మద్దూరు

పౌరుల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని తోర్నాల, గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పౌరుల హక్కులకు ఎవరైనా భంగం కలిగించవద్దని ఎవరి స్వేచ్ఛ వారికి ఉంటుందని తెలిపారు. కులం పేరుతో దళితులను దూషిస్తే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అదేవిధంగా మద్దూరు మండల కేంద్రంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్, రమేష్, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపట్నం పవిత్రతను దెబ్బతీసిన ధర్మకర్తను తొలగించాలి

- భక్తులపై బూతు పురాణం, దౌర్జన్యం అతని నైజం
- వివాదాస్పద వ్యక్తికి ధర్మకర్తగా అర్హత లేదు
- తొలగించకుంటే కమిషనర్ కార్యాలయం ముట్టడి
- మల్లన్న ఆలయ మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా పాదరక్షలతో పెద్దపట్నం పై తిరిగిన ఆలయ ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డినీ ఆ పదవి నుంచి తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు, మల్లన్న ఆలయ మాజీ ధర్మకర్త ముత్యం నర్సింలు డిమాండ్ చేశారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినం రోజు యాదవ ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెద్దపట్నం పై ఆలయ ధర్మకర్త జయప్రకాష్ రెడ్డి పాదరక్షలు ధరించి చేతిలో కర్ర పట్టుకొని పెద్దపట్నం మొత్తం కలియ తిరుగుతూ బూతు పురాణంతో భక్తులను తిడుతూ మల్లన్న భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించాడని మండిపడ్డారు. జాతర 2వ వారం కూడా ప్రయివేటు బ్యాంకు సిబ్బంది పై దౌర్జన్యం చేశాడని తెలిపారు. మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మెన్‌ను నియమించ కుండా ఇలాంటి వివాదాస్పద వ్యక్తిని ఆలయ ధర్మకర్తగా నియమించి ఆలయ పవిత్రతను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. జయప్రకాష్ రెడ్డి పై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, కొండ శ్రీధర్, సిలివేరు కనకమల్లేశ్, గొల్లపల్లి ఆంజనేయులు, రమేష్, స్వామి, కనకచారీ తదితరులు పాల్గొన్నారు.

పవిత్రమైన ప్రదేశంలో చెప్పులతో తిరగడం సిగ్గుచేటు

- భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ధర్మకర్త
- ఆలయ ధర్మకర్త పదవి నుండి తొలగించాలి
- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నకు పెద్దపట్నం వేసిన పవిత్రమైన ప్రదేశంలో ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి చెప్పులతో తిరగడం సిగ్గుచేటని భక్తుల మనోభావాలను దెబ్బతీసిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయమైన కొమరవెల్లి మల్లన్నను లక్షలాదిమంది భక్తులు దర్శించుకుంటారని భక్తుల ఆరాధ్య దైవమైన మల్లన్నకు శివరాత్రి రోజు వేసే పెద్దపట్నం అత్యంత పవిత్రమైనదని ఆలయ ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి చేతిలో కర్ర పట్టుకొని పాదరక్షలు వేసుకొని పెద్దపట్నంపై అటు ఇటు తిరుగుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీశాడని తీవ్రంగా మండిపడ్డారు. ధర్మకర్తగా ఉండి పెద్ద పట్నం పై పాదరక్షలు వేసుకొని తిరగడం సిగ్గుచేటని వెంటనే అతని తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రదేవదాయ శాఖ మంత్రి అతన్ని వెంటనే బర్తరఫ్ చేసి భక్తుల మనోభావాలను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో తొలగించే వరకు ఆందోళ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల కమిటీ సభ్యులు అత్తిని శారద, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, నీల బిక్షపతి, కర్రోల్ల ఎల్లయ్య ,కానుగుల రాజు తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌ను కలిసిన లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్

- ప్రజాసేవకే జీవితం అంకితం
- ప్రజలు దీవిస్తే వారికోసం నిలబడాలి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

కేసీఆర్‌ను గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు సీనియర్ నాయకులు, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మెన్ మర్యంటి కనకయ్య ముదిరాజ్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మార్కుక్ మండలం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో ఆయనను కలిసి ఆశీరాద్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి, సమస్యలపై కనకయ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి..? ఏమంటున్నారు..? ఏం నడుస్తుందన్నారు. ప్రజల అవసరాల కోసం ప్రజాసేవ చేసేందుకు వారు ఆశీర్వదిస్తే ప్రజా ప్రతినిధిగా ఉండేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూ ర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ఎన్నో నిధులు కేటాయించారని, బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజకీయాల గురించి చర్చించారు. రాబోయే మున్సిప ల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేయాలని, ముదిరాజులు రాజకీయంగా ఎదగాలన్నారు. అవకాశం వస్తే అధిష్టానం మంచి అవకాశాన్ని ముదిరాజులకు ఇస్తుంద న్నారు. అన్ని విధాల అండగా ఉంటానని అని భరోసా ఇచ్చారన్నారు.

జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలకు సిద్దిపేట ప్రాజెక్టులు



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సిద్దిపేట జిల్లా నుంచి 2 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొన్నట్లు జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సైంటిఫిక్ ఎగ్జిబిషన్ ఇన్నోవేషన్‌లో పాఠశాలలు, కళాశాల నుంచి 40 ప్రదర్శనలు ఎంపిక చేశారనీ, ఇందులో 2 ప్రదర్శనలు సిద్దిపేట జిల్లాకు చెందినవని తెలిపారు. జెడ్పిహెచ్ఎస్ దామరకుంట ఉన్నత పాఠశాల నుంచి 10వ తరగతి ఆశ్వంత్ రూపొందించిన ప్రాజెక్టు ప్లాస్టిక్ బాటిల్ నుంచి ఫెన్సింగ్ దారంపై తయారుచేసిన ప్రాజెక్టు, ఆదర్శ పాఠశాల లచ్చపేట్ ఉప్పల్ వాయి నుంచి హర్ష వర్ధన్ 9వ తరగతి విద్యార్థి రూపొందించిన రాకెట్ లాంచింగ్ విధానం ఎంపిక కావడం జరిగిందనీ తెలిపారు. రాష్ట్రపతి నిలయం మేనేజర్ రాజ ప్రియ, శాస్త్రవేత్తలు ఆది శేషయ్యలు మెమోంటోలే ప్రశంసించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్లను, విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కళ్ళేపల్లి శ్రీనివాస్‌లు అభినందించారు.

కళ్యాణం కమనీయం

- కన్నుల పండుగగా ఉమామహేశ్వర కళ్యాణం
- విశేష సంఖ్యలో హజరైన భక్తులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలో అంగడి కిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనుల పండువగా సాగింది. ఉదయం ప్రాతఃకాల పూజ, హవనము, ధ్వజారోహణము, గరుడ ప్రసాద వితరణ, నందివాహన సేవ, యెదుర్కోళ్ళు, నిర్వహించారు. ఈ కాల్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మ కర్త కప్పర శైలజా మోహన్ రావు దంపతులచే,ఆలయ కమిటీ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, ప్రదాన అర్చకులు వెంకట నర్సింహ్మా శర్మ సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, కొంరెడ్డి సరోజన మల్లారెడ్డి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కాళ్యాణ మహోత్సవానికి వివిధ రకాల పూలతో పందరిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సహాయకులు లింగమూర్తి, వీరేశం, మాజీ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, సిహెచ్.రాజేశ్వరరావు మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, అయల కమిటీ సభ్యులు కె.మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు గౌడ్, కమ్మరి లక్ష్మణ్, తదితరులున్నారు.

కాల్యాణానికి హజరైన ప్రముఖులు: కాల్యాణ మహోత్సవానికి రాజకీయ ప్రములు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, తదితరులున్నారు.

